

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 25, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## మిర్చి రైతులను కన్నీరు పెట్టిస్తున్న ప్రభుత్వం



16లో.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

# రమణీయం రామప్ప దేవాలయం



2 లో..

**మహాశివరాత్రికి ముస్తాబౌతున్న ఆలయం**

**ఈవో బిల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

ములుగు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : ప్రపంచ ప్రఖ్యాతి నొంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాలంపేట గ్రామ సమీపంలో ఉంది. ఈ ఆలయం అశేష శిల్ప కళ సంపదతో ఉండడంతో పాటు చుట్టూ ప్రకృతి రమణీయతతో పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుంది. సుమారు 40 ఏళ్లకు పైగా మహా శిల్పి రామప్ప ఆధ్వర్యంలో శిల్పులు ఎంతో శ్రమించి ఈ ఆలయాన్ని నిర్మించినందున మహా శిల్పి రామప్ప పేరున రామప్ప దేవాలయంగా పిలువబడుతుంది. ఒక శిల్పి పేరున దేవాలయం ను పిలవడం అనేది ఈ దేవాలయాల నికే చెందుతుంది. రామప్ప దేవాలయాన్ని క్రీస్తు శకం 1213లో కాకతీయ రాజైన గణపతి దేవుడు ఆలయం నిర్మించినట్లు శాసనంలో పేర్కొన్నారు. కాటేశ్వర, కామేశ్వర, రుద్రేశ్వర ఆలయాలు ఉండేవి.

# జనరల్ ఎలక్షన్ తలపించే ఎమ్మెల్సీ ఎన్నికలు..



హన్మకొండ బ్యూరో, ఫిబ్రవరి 24, (ప్రభాత వార్త): తెలంగాణలో ఫిబ్రవరి 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు జనరల్ ఎలక్షన్స్‌ను తలపిస్తున్నాయి. అయితే ఖమ్మం వరంగల్ నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం కోసం పోటీలో దిగిన స్వతంత్ర అభ్యర్థి సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్‌పై ప్రస్తుత రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు. ఆయన ప్రచారానికి ఇప్పటికే మూడు జిల్లాలలోని ఉపాధ్యాయులు, లెక్చరర్ల నుండి అఖండ మద్దతు లభిస్తోంది. ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను పరిష్కరిస్తాడనే నమ్మకంతో టీచర్లు ఉన్నారని, అందుకు ఆయన ఖచ్చితంగా కట్టుబడి ఉంటారని విశ్వసిస్తున్నారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. 2001 నుంచి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పోషించిన వ్యక్తిగా, కేయూ విద్యార్థి స్కాలర్ గా, హుడా మాజీ చైర్మన్ గా ఉన్న సుందర్ రాజ్ యాదవ్ విద్యార్థి రంగంతో విస్తృత సంబంధాలను కలిగి ఉన్నారు. 2లో..

**ముందంజలో ఇండిపెండెంట్ అభ్యర్థి సుందర్ రాజ్...**

**పార్టీ అభ్యర్థి లకు గడ్డు పరిస్థితి...**

# త్రిశంకు స్వర్గంలో ప్రైవేట్ డిగ్రీ పిజి కాలేజీలు



- నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం ఎదురుచూపు
- కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికే 300 కాలేజీలకు పైగా మూసివేత
- వచ్చే విద్యా సంవత్సరం నుండి డిగ్రీ పిజి కాలేజీలు కనుమరుగయ్యే ప్రమాదం
- ఉన్నత విద్యకు దూరమవుతున్న పేద విద్యార్థులు..
- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇచ్చిన హామీ కోసం ప్రైవేట్ కాలేజీల ఎదురుచూపు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఒకప్పుడు 450 కి పైగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలలో వేలాది మంది విద్యార్థులు డిగ్రీ మరియు పీజీ విద్యను అభ్యసించేవారు.. ఎంతోమంది నిరుద్యోగులు ఉన్నత చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రైవేటు డిగ్రీ మరియు పీజీ కళాశాలలు ఏర్పాటు చేసుకుని వారు ఉపాధి పొందుతూ వందలాది మందికి తమ కాలేజీల్లో ఉద్యోగాలు ఇచ్చి వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ అనేక మంది విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ కాలేజీలు నిర్వహిస్తూ ఉండేవారు.ఇంటర్మీడియట్ తర్వాత బీటెక్ కాకుండా డిగ్రీ మరియు పీజీల మీద మక్కువతో విద్యను అభ్యసించి అనేకమంది బీఈడీలు చేసి ఉపాధ్యాయులయ్యేవారు మరి కొందరు యూనివర్సిటీలలో పిహెచ్డీలు.. 2లో..

# వేటగాళ్ల ఉచ్చులకు వన్యప్రాణి మృత్యువాత



మహాముత్తారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం లోని పెగడపల్లి అడవి సమీపంలో అటవీ వేటగాళ్లు అమర్చిన ఉచ్చులకు ఓ వన్యప్రాణి బలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పెగడపల్లి గ్రామ సమీపంలోని అటవిలో వేటగాళ్లు అమర్చిన ఉచ్చులను చుక్కల దుప్పి తెంపుకొని గ్రామంలోకి వచ్చింది. వెంటనే అటవీశాఖ అధికారులు గాయపడిన దుప్పిని పట్టుకున్నారు. అప్పటికే తీవ్రంగా గాయపడ్డ దుప్పి ప్రాణాలు విడిచినట్లు తెలిపారు. దీంతో సంఘటన పట్ల పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అటవీశాఖ అధికారులు, సిబ్బంది మృత్యువాతపడ్డ దుప్పిని ఖననం చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా శ్రీను బాబు జన్మదిన వేడుకలు

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 50 కేజీల కేక్ కట్ చేసిన నాయకులు



*కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

కాటారం మండల కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీను బాబు పుట్టిన రోజును పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో లో 50 కేజీల భారీ కేక్ కట్ చేసి శ్రీను బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత శ్రీపాద రావు నాలుగవ కుమారుడు, తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీధర్ బాబు సోదరులు శ్రీను బాబుకి మండల కాంగ్రెస్ పార్టీ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తండ్రి శ్రీపాద రావు ఆశయ సాధన కొరకు నిరంతరం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకి అభినవ లక్ష్మణుడిగా అన్నకి అనునిత్యం తోడుగా ఉండి ప్రజలకి అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తూ ఆపద్బాంధవుడిగా మంథని నియోజకవర్గ ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిన వ్యక్తి శ్రీను బాబు అని తెలిపారు. మంథని ప్రాంత ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా భావించి వారి జీవితాలలో వెలుగులు నింపడానికి అనునిత్యం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబుల వెంట నడుస్తూ వారి గెలుపు, ఓటములలో తోడుంటామని తెలియజేస్తూ మరోసారి శ్రీను బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీను బాబు మరియు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటున్నామని కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీటూరి మహేష్, నాయకులు తెప్పల దేవేందర్ రెడ్డి నాయిని శ్రీనివాస్, కామిడీ వెంకటరెడ్డి చీర్ల సమ్మిరెడ్డి, అబ్దుల్ అజీజ్, గుడిపాటి రమేష్ రెడ్డి, చీర్ల తిరుపతిరెడ్డి, కొట్టె ప్రభాకర్, కోడి రవికుమార్, మంత్రి నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కడారి విక్రమ్, మేడిపల్లి కిరణ్, కర్క ఉమా శంకర్, జాగరి రాజబాబు, రాజు నాయక్, జాడి రాజేష్, తోటపల్లి ప్రశాంత్, కుమ్మరి రమేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, దుద్దిల్ల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలిమేలలో ఘనంగా శ్రీను బాబు జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నాయకులు

*పలిమేల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



పలిమెల మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దండేర రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పలిమెల మండల కేంద్రంలో శ్రీను బాబు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు , బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ సెల్, ఎస్సి సెల్, ఎస్టీ సెల్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

*మహాముత్తారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన మేడిపల్లి నారాయణ ఇటీవల అనారోగ్య ంతో మృతిచెందగా సోమవారం వారి దినకర్మ లో పాల్గొని వారికి 25 కిలోల బియ్యం, ఆర్థిక సహాయంను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి అందజేశారు. మాజీ కో ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొండ గొర్ల అశోక్, సీనియర్ నాయకులు చకినాల రాజయ్య, సుధాటి సుగుణాకర్ రావు, బోల్లెడ్ల వెంకటయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు, మారుపాక రాజేంద్రప్రసాద్, గుండాల మహేందర్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో నిరుద్యోగుల కోసం ప్రశ్నించే వారిని గెలిపివ్వాలి

### సామాజిక కార్యకర్త పీక కిరణ్

*కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



పట్టభద్రుల ఎన్నికలలో నిరుద్యోగుల కొరకు పోరాడేవారిని మరియు వారి సమస్యల పై ప్రశ్నించే వారిని గెలిపిద్దామని సామాజిక కార్యకర్త పీక కిరణ్ పిలుపునిచ్చారు. సోమవారం కాటారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సామాజిక కార్యకర్త పీక కిరణ్ మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎన్నికలలో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల జరగబోతున్న సందర్భంగా పట్టభద్రుల సమస్యలపై పోరాడేవారిని, పట్టభద్రుల, నిరుద్యోగులకు అండగ ఉండేవారిని గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లకు పీక కిరణ్ పిలుపునిచ్చారు. కాటారం సబ్ డివిజన్ నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ఏకం కావాలని అన్నారు. విద్యను వ్యాపారం చేసే వారు ఎమ్మెల్సిగా గెలిస్తే చదువుకునే పరిస్థితులు ఇక ఉండవని అన్నారు. నీతికి నిజాయతికి కట్టు బడి ఉండే వారికీ ఓటు వేయాలని, ప్రతి ఒక్కరు ఓటు ఉన్న వారు ఫిబ్రవరి 27న ఓటు హక్కు వినియోగించుకోవాలని పీక కిరణ్.పట్టభద్రుల ఓటర్స్ కు పిలుపునిచ్చారు.

## ప్రోభెల్ మోడల్ పాఠశాలలో ఆర్ట్స్ క్రాఫ్ట్స్ మడ్ డే

*గణపురం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రోభెల్ మోడల్ పాఠశాలలో ఆర్ట్స్, క్రాఫ్ట్ అండ్ మడ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించా రు. పాఠశాలలోని నర్సరీ ,పిపి1, పిపి2 తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని హార్ట్,క్రాఫ్ట్ అండ్ మడ్ గురించి రకరకాల పూలు ,పండ్లు, ప్రకృతి, జంతువులు చిత్రాలను ఆర్ట్స్ వేశారు.అలాగే మట్టితో వివిధ రకాల పాత్రలు, దేవుడి బొమ్మలు,రకరకాల వస్తువులు తయారు చేశారు.విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న కళల్ని నైపుణ్యాన్ని వెలికి తీసి వాళ్లలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా వారు నైపుణ్యాన్ని ప్రతిభ పొందుతారని అన్నారు. పబ్బ శంకర్ గౌడ్, ల్యాదళ యాదగిరి గౌడ్, సుంకరి జగన్ రెడ్డి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు




## భూ సేకరణ పై గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు

### ప్రాథమిక నోటిఫికేషన్ ను చదివి వినిపించిన అధికారులు

### ప్రాజెక్టు ప్రభావిత రైతుల నుండి అభ్యంతరాల స్వీకరణ

*కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ అధికారి మయాంక్ సింగ్, కాటారం తహసీల్దార్ ఎ.నాగరాజు, ఇరిగేషన్ ఏఈ, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ మరియు సంబంధిత అధికారుల బృందం జాదరావుపేట (రఘుపల్లె గ్రామం) మరియు వీరాపూర్ గ్రామపంచాయతీలలో సోమవారం గ్రామ సభలను నిర్వహించారు. ఈ సమావేశంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా వీరాపూర్ చెరువు విస్తరణ కోసం జాదరావు పేటలో ప్రతిపాదిత 011 గుంటల భూమి, వీరాపూర్ లో 22 ఎకరాల 4 గుంటల భూమి సేకరణపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక నోటిఫికేషన్ చదివి వినిపించడంతో పాటు, ప్రాజెక్ట్ ప్రభావిత రైతుల నుండి అభ్యంతరాలను స్వీకరించారు. సంబంధిత అధికారులకు రైతుల అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కార చర్యలు తీసుకునే విధంగా సూచనలు అందించారు.



## విశ్రాంత వైద్య ఉద్యోగికి ఆత్మీయ సమ్మేళనం



*కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 సంవత్సరాల కిందట పాతికేళ్లు ఉద్యోగ విధులు నిర్వర్తించిన విశ్రాంత ఉద్యోగి వేడంగి మోహన్ రావు కు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సోమవారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ మోనిక, డాక్టర్ హారికలు మోహన్ రావు ను ఘనంగా శాలువాతో సత్కరించారు. 30 ఏళ్ల కిందట పాతిక సంవత్సరాలు హెల్త్ అసిస్టెంట్ నుంచి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన మోహనరావు 30 సంవత్సరాల తర్వాత కాటారంను సందర్శించిన సందర్భంగా పుర ప్రముఖులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు కుమారులు గౌతమ్ రావు, నరేందర్ రావు , రాజేశ్వరరావు, కూతురు విజయభారతి మిత్ర బృందం గాదె రమేష్, పెండ్యాల శ్రీరాములు, బట్టి రతన్ సింగ్, బొడ్డు బాబు, బీరెల్లి అంజయ్య, మద్ది రవికుమార్, బొక్కల ప్రభాకర్ రెడ్డి, మేకల సమ్మయ్య, తోట రామచంద్రం తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించి తీపి పంపకాలు చేపట్టారు. ఈ సందర్భంగా మోహన్ రావు పనిచేసిన కాలంలోని అప్పటి ఉద్యోగస్తుల ఇండ్లలోకి వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. ఆనాటి మధురస్మృతులను నెమరు వేసుకున్నారు.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి ..టిడబ్ల్యూజెఎఫ్

*ప్రభాత వార్త సుబేదారి:*

గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ న్యూస్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టి హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూ జిల్లా నాయకులు మాట్లాడుతూ అనేక



సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలు గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా పరిష్కరించడం లేదని ఇప్పటికైనా మా ప్రధాన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యల్లో ముఖ్యంగా ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలని జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే కొత్త విధానం ద్వారా నైనా స్థలాలు కేటాయించాలని కోరారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలని ప్రభుత్వమే భరించాలని అన్ని ప్రభుత్వ కార్పోరేట్ ఆసుపత్రిలో అమలయ్యే విధంగా చొరవ చూపాలని కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో మీడియా అకాడమీ విఫలమైందని ఇప్పటికే రెండుసార్లు వాయిదా ఇప్పటికైనా వెంటనే కొత్త అక్రిడేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఉద్యోగుల రక్షణ మాదిరిగా ప్రత్యేక చట్టం తేవాలని మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుండి ఇంటి వరకు యాజమాన్యాల భద్రత వహించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీవీ రాజు గౌడ్, పి గోపాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐలయ్య, డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు సిహెచ్ సోమ నరసయ్య, కే అశోక్, ఎల్ రఘుపతి, కార్యవర్గ సభ్యులు మండ రాజేష్, ఇసంపల్లి రమేష్, సుమన్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాళీ ప్రసాద్

*పరకాల ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త )*

పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామం లో కక్కెర్ల కార్తీక్ చందన ల రిసెప్షన్ వేడుకలో బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక అందజేసి నూతన జంటకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ మాట్లాడుతూ నూతన జంట ముందు ముందు ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనసారా ఆ దేవుని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాళీ ప్రసాద్ వెంట బీజేపీ హన్మకొండ జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు గౌడ్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ముద్దెరా గోపాల్, గ్రామ బూత్ అధ్యక్షలు వీరస్వామి, రవికుమార్, కార్యకర్తలు రాజశేఖర్, ప్రవీణ్, పెద్దాపురం గౌడ సంఘ అధ్యక్షుడు కక్కెర్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఒకవైపు కుల గణన.... మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికలు కోడ్ వల్ల అన్నీ అడ్డంకులు !

*(పరకాల ప్రభాత వార్త )*

ప్రభుత్వం ఆరుగ్యారంటీల పథకాలకు ఆదేశాలు జారీ చేసింది. తదనంతరం విచిత్ర పరిణామాలు ఎదురయ్యాయి. దాంతో వంద శాతం పూర్తికాని బిసి కుల గణన కు పూర్తిగా సర్వే చేయడానికి నిర్ణయించి చేపడుతోంది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ తోడైంది. దాంతో దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డు తగులుతున్నారనే సామెతల ప్రభుత్వ పథకాలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని జనం చర్చించుకోవడం గమనార్హం. ప్రధానంగా రేషన్ కార్డుల కోసం తపిస్తున్నారు. అలాగే నిరుద్యోగులు, వృద్ధులు పింఛన్ ల కోసం నిరీక్షిస్తున్నారు. 57 సంవత్సరాలు నిండిన వారందరికీ వృద్ధాప్య పింఛన్ అందిస్తామని అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించడంతో నిరుద్యోగులు వయోపరిమితి దాటిన వారందరూ దరఖాస్తులు చేశారు. ఒక్కొక్కరు మూడేసి సెట్లు సమర్పించుకున్నారు. రెండో దఫా అధికారం చేపట్టిన కేసీఆర్ వారికి చివరి దశలోనూ ఎలాంటి ఆసరా కల్పించకపోవడంతో జనం సరైన తీర్పునిచ్చారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేయడం గమనార్హం. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీ లలో 13 నెలల కాలంలో కొన్ని ఉచితాలనే ప్రకటించి అమలు చేస్తోంది. మిగిలిన పథకాలను ప్రకటించి అమలుపరిచేందుకు పూనుకోగా వరుసగా స్థానిక సమరానికి ఎన్నికల సంఘం పూనుకోవడం గమనార్హం. 2025 సంవత్సర కాలమంతా ఎన్నికలతోనే గడిచి పోయే పరిస్థితులు ఏర్పడను న్నాయని పలువురు నిరాశ నిస్పృహతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇటు నిరుద్యోగులు, మరోవైపు రూ. 2500 కోసం గృహిణిలు, పింఛన్ కోసం వృద్ధాప్య స్థితిలో ఉన్నవారు ఆశతో లొట్టపిట్ట పెదవి ఎప్పుడు ఊడి పడుతుందా అన్న చందంగా నక్కల కాచుకొని చూస్తున్నారు.

## ముందస్తు అడ్మిషన్లు, అధిక ఫీజులు తీసుకుంటున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు**

**హన్మకొండ డీఈఓ ఆఫీసు ముందు పి.డి.ఎస్.యు. ధర్నా,**

*ఫిబ్రవరి 24, ప్రభాతవార్త బాలసముద్రం :*

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తుగా అడ్మిషన్లు, అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆలువా నరేష్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండ డీఈవో ఆఫీసు ముందు పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిఈఓ ఆఫీసులో సూపరిండెంట్ కు ప్రతినిధి బృందంగా ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు, అలువాల నరేష్ లు మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపార దృక్పథమే ధ్యేయంగా ప్రభుత్వా నిబంధనలను ఉల్లంఘించి ముందస్తు అడ్మిషన్లు, అధిక ఫీజుల వసుళ్లకు పాల్పడుతుంటే సంబంధిత అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం అరికట్టకుండ ఉండటంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు?. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఒక స్కూల్ పేరిట పర్మిషన్ తీసుకొని, అదనపు బ్రాంచీలు, అదనపు సెక్షన్లను ఏర్పాటు చేసుకొని, వాటికి టెక్నో, ఈటెక్నో, మెడిసిన్, ఐఐటి ఫౌండేషన్ అంటూ తోక పేర్లు పెట్టుకొని విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం అరికట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముందస్తు అడ్మిషన్ల కు, అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకులు కావ్య, జిల్లా నాయకులు వినయ్, అజహారుద్దీన్, గణేష్, ప్రదీప్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.






## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ 2 డిపో నూతన కమిటీ ఎన్నిక

**డిపో అధ్యక్షులుగా భాషబోయిన కుమారస్వామి,**

**సెక్రటరిగా వైనాల బిక్షపతి ఏకగ్రీవ ఎన్ని**

**మీడియాకు వివరాలు వెల్లడించిన ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణు,**

**ఉమ్మడి జిల్లా కార్యదర్శి మాదారపు సాంబయ్య**

*ఫిబ్రవరి 24, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్2 డిపో అధ్యక్షులుగా భాషబోయిన కుమారస్వామి, సెక్రటరీగా వైనాల బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు గొలనుకొండ వేణు, మాదారపు సాంబయ్యలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గొలనకొండ





వేణు, ప్రధాన కార్యదర్శి మాదారపు సాంబయ్య ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో సోమవారం ఎన్నికలు జరిగాయి. డిపో అధ్యక్షులుగా భాషబోయిన కుమారస్వామి, డిపో సెక్రటరీగా వైనాల బిక్షపతిని జిల్లా కమిటీ ప్రకటించింది. వర్కింగ్ ప్రెసిడెంట్ గా రావుల రామ, సందుల రాధిక, ఉపాధ్యక్షులుగా ఆర్. సారంగపాణి, గొల్ల స్వామి, డిపో గ్యారేజీ సెక్రెటరీగా ఆర్. ఎన్. రావు, జాయింట్ సెక్రెటరీ కుక్కనూతుల వేణుగోపాల్, గోలి వేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుర్రపు వరలక్ష్మి తదితరులు ఎన్నికైనట్లు వేణు, సాంబయ్య మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ వరంగల్ టు డిపో బీసీ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి వేణు, సాంబయ్య మాట్లాడుతూ... ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేయాలని, కండక్టర్లు, డ్రైవర్లకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని, 2017 మరియు 2025 పీఆర్సీలను 30 శాతం ఫిట్మెంట్ తో ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నూతన కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి దుర్గయ్య, జిల్లా కమిటీ చీఫ్ అడ్వైజర్ ఎం. ఎస్. రావు హాజరయ్యారు.

## మల్లన్న సన్నిధిలో సూర్యప్రభ వాహన సేవ

*ఐనవోలు,ప్రభాతవార్త*

ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ మల్లికా ర్జునస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా మొదటి రోజు ఉదయం సూర్యప్రభ వాహన సేవ,యాగశాల ప్రవేశము విఘ్నే శ్వరపూజ,పుణ్యాహవాచనము,ఋ త్విక్వ రణ,దీక్షాధారణ,ఆఖండదీ పస్థాపన,ఆస్తరాజార్చన బలిహ రణ,సాయంత్రం మృత్సం గ్రహణ, అంకురార్పణ,అగ్నిమదన,అగ్ని ప్రతిష్టాపన ధ్వజారోహణ బలిహ రణ కార్యక్రమాలు అర్చకులు ని ర్వహించారు.స్వామి అమ్మవార్లను ఆలయం చుట్టూ ప్రదక్షణ చేపట్టా రు.అలాగే రాత్రి చంద్ర ప్రభ వా హన సేవ కార్యక్రమం నిర్వహించా రుఈ కార్యక్రమంలో దేవా లయ కార్యని ర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు,ఉప ప్ర ధానార్చకులు పాతర్లపాటి



రవీం దర్, ముఖ్య అర్చకులు,పాతర్ల పాటి శ్రీనివాన్ , ఐన వోలు మధుకర్ శర్మ వేదపండితులు గట్టు పురు షోత్తం శర్మ,విక్రాంత్ జోషి,అ ర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ,నందనం మధు

# మావోయిస్టు పార్టీ సభ్యురాలు లొంగుబాటు

**ములుగు జిల్లా ప్రభాత వార్త,**

ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలం, తుపాకులగూడెం గ్రామానికి చెందిన పుల్సం పద్మ ఊరే, దివంగత కటకం సుధర్షన్ ఆనంద్ సెంట్రల్ కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడు యొక్క భార్య అయిన ఈమె మావోయిస్టు పార్టీలో పలు హోదాలలో కీలక పాత్ర పోషించారు. సోమవారం సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డా. శబరీష్ ఐపీఎస్ ఎదుట లొంగిపోయింది. మావోయిస్టు సిద్ధాంతాలు వ్యర్థమని గ్రహించి, తన కుటుంబంతో కలసి ప్రశాంతమైన జీవితం గడపాలని ఈమె ఈ నిర్ణయం తీసుకుందని పోలీసులు తెలిపారు. ఈమె తన తల్లిదండ్రులకు పెద్ద కుమార్తె, ఈమె కు ముగ్గురు తోబుట్టువులు ఉన్నారు. ఈమె స్వగ్రామం తుపాకులగూడెం. ఇది అధిక సాంద్రత గల అటవీ ప్రాంతంలో ఉంది. ఈమె పేద గిరిజన కుటుంబానికి చెందినది. ఏటూరునాగారం దళం తరచూ వారి గ్రామానికి వచ్చి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. పిడబ్ల్యూజి సిద్ధాంతం పట్ల ఆకర్షితురాలై, ప్రేరణ పొందింది. 1998లో సిపిఐ (ఎమ్ ఎల్) పి డబ్ల్యూజి లో చేరి, 2001 వరకు ఏటూరు నాగారం దళంలో పార్టీ సభ్యురాలిగా పని చేసింది. 2001లో మహిళా దళంకి బదిలీ అయ్యి 2004 వరకు అక్కడ పనిచేసింది. 2005లో ఈమె మహిళా దళం కమాండర్‌గా నియమితు రాలైనది. అదే ఏడాది కటకం సుధర్షన్ ఆనంద్ (సి సి ఎం) ను వివాహం చేసుకొని, ఆనంద్ రక్షణ విభాగానికి బదిలీ అయింది. 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న ఒత్తిళ్ల కారణంగా భర్త ఆనంద్ (సీసీఎం)తో కలిసి డీకే ఎస్ జెడ్ సి కి బదిలీ అయ్యింది. అదే సంవత్సరంలో ఈమె ఏరియా కమిటీ



సభ్యురాలు (ఏసీఎం)గా పదోన్నతి పొంది, ఆనంద్ రక్షణ విభాగంలో డిప్యూటీ కమాండర్‌గా పనిచేసింది. ఈమె తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అనేక హింసాత్మక ఘటనల్లో పాల్గొన్నట్టు ఈమె స్వయంగా వెల్లడించిన వివరాల ప్రకారం మూడుసార్లు కాల్పులలో పాల్గొంది. 2002 రెడ్డిపల్లి - 1 పోలీసు మరణం. 2017 నేషనల్ పార్క్ - 1 పోలీసు మరణం. 2020 వెస్ట్ బస్తర్ - ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. మావోయిస్టు పార్టీలో అనేక మంది సీనియర్ క్యాడర్లు 60 ఏళ్ల దాటడంతో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం వల్ల తగిన చికిత్స అందడం లేదు. ముఖ్యమైన నేతల అరెస్టులు, మరణాలు, లొంగిపోయే సంఘటనలు పార్టీ భద్రత, సామాజిక స్థాయిలో పెద్ద దెబ్బ కొట్టాయి. నాయకత్వ లోపం కారణంగా పార్టీ రాజకీయ విద్యపై దృష్టిని కోల్పోయి, కేవలం మిలిటరీ చర్యలకే పరిమితమైంది. దీని వల్ల సాయుధ దళాలు లొంగిపోవడం రోజురోజుకు పెరుగుతోంది, ఎందుకంటే మావోయిస్టు సిద్ధాంతంపై వారిలో నమ్మకం తగ్గిపోతోంది. కొత్త ఎస్ ఎఫ క్యాంపుల స్థాపన, కూంబింగ్ ఆపరేషన్లు, కాల్పుల మార్పిడులు, అరెస్టులు, లొంగిపోతున్న క్యాడర్ల సంఖ్య పెరగడం వల్ల పార్టీ పట్టుతగ్గిపోతోంది. జూలై 2024లో, ఈమె ఒక ద్విచక్ర వాహనం పై ప్రమాదవశాత్తు పడిపోవడంతో ఎడమచేతికి తీవ్ర గాయమైంది. ఆరోగ్య సమస్యలు పెరుగడంతో పార్టీ కష్టాలను తట్టుకునేందుకు శారీరకంగా సామర్థం కోల్పోయింది. ఈమె తెలంగాణ ప్రభుత్వ పునరావాస కార్యక్రమాల వైపు ఆకర్షితురాలై, తన కుటుంబంతో ప్రశాంతమైన జీవితం గడపాలని సంకల్పించు కుంది. ప్రస్తుతం మావోయిస్టు మిలిటెంట్ పోరాటానికి ఏ విధమైన మద్దతు లేదు. డిజిటల్ విప్లవం, ప్రభుత్వ ప్రజాస్వామిక సంక్షేమ విధానాల కారణంగా మావోయిస్టు ఉద్యమ ప్రాముఖ్యత పూర్తిగా తగ్గిపోయింది. మార్క్సిజంలెనినిజంమావోయిజం సిద్ధాంతానికి ఆధునిక కాలంలో ప్రాముఖ్యత లేదని అర్థం చేసుకుంది. నిరర్థకమైన హింసను కొనసాగించడానికి ఎటువంటి కారణం లేదని, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు మావోయిస్టు సిద్ధాంతాన్ని తిరస్కరించారని నొక్కి చెప్పింది. అందువల్ల, మావోయిస్టు క్యాడర్లు అస్త్రాలను వదిలి ప్రధాన స్రవంతిలో చేరాలని ఈమె విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా, మిగతా మావోయిస్టు పార్టీ నాయకులు, పార్టీ సభ్యులు ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన వారికి రివార్డ్‌తో పాటు, ప్రభుత్వ పునరావాసం కల్పించి, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఐపీఎస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఓఎస్డి గీతే మహేష్ బాబా సాహెబ్ , ములుగు డి.ఎస్.పి ఎన్ రవీందర్ పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకల కరపత్రాల ఆవిష్కరణ

*ములుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :*

నగరేశ్వర స్వామీ ఆలయంలో ఘణంగా మహ శివరాత్రి వేడుకలు ములుగు జిల్లా కేంద్రంలో నగరేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాగరణ ఉత్సవాల కరపత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. సోమవారం రోజున ఆలయ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై మాట్లాడారు. ఈనెల 26 ఫిబ్రవరి 2025 బుధవారం రోజున శ్రావణ నక్షత్రమున ములుగు లోని శ్రీనగేశ్వర స్వామి దేవాలయం నందు మహాశివరాత్రి జాగరణ ఉత్సవాలు ఆలయ కమిటి ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శివరాత్రి రోజున భక్తులు నిద్రాహారాలు మాని ఆ పరమశివుని భక్తి ప్రవర్తులచే పూజిస్తారని. ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. శివాలయంలో ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరమ శివుడికి అభిషేకములు, సాయంత్రం ఏడు గంటల నుండి శివపార్వతుల కళ్యాణం, రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు భజన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జాగరణ చేసే భక్తులకు రాత్రి సమయాలలో ఆలయ ప్రాంగణంలో పెండ్యాల జయశ్రీ గారి శిష్య బృందం హనుమ కొండ వారిచే కూచిపూడి భరతనాట్య ప్రదర్శన, పొన్నం రాణా ప్రతాప్ భాగ్యనగర్ గారిచే బీట్ బాక్సింగ్ అనుకరణ, శివ రోహిత్ భాగ్య నగర్ గారిచే మిమిక్రీ ప్రదర్శన ప్రత్యేకంగా ఏర్పాటు చేయునట్లు తెలిపారు. మహాశివారాత్రి రోజన భక్తులు అదిక సంఖ్యలో పాల్గోని ఆ శివయ్య కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు గాదం కుమార్, కోత్తపెల్లి బాబురావు, గంగిశెట్టి రాజ్ కుమార్, నేరెళ్ల శంకర్, దుడబోయిన రవి, ఓం ప్రకాష్, భూక్య జోహార్, కృష్ణకర్ రావు, రవి రెడ్డి, బల్గూరి నవీన్, సల్పాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీలో యదేచ్చగా సాగుతున్న మిర్చి దందా...

**అధికారులకు ఫిర్యాదు పత్రం అందజేసిన బిఎస్పీ మండల అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి**

**పెట్టుబడి పేరుతో రైతులను మోసం చేస్తున్న దళారులు...**

**లైసెన్సు లేకుండా మిర్చి కనుగోలు చేస్తున్న వలస వ్యాపారస్తులు...**

**ములుగు జిల్లా క్రైం(వెంకటాపురం),ప్రభాత వార్త** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మిర్చి రైతులను దళారులు మోసం చేస్తున్నారని బిఎస్పీ మండల అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి అన్నారు. మిర్చి రైతులకు మద్దతు ధర ఇప్పించాలని అలాగే రైతులను మోసం చేస్తున్న దళారులపై కఠిన



చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారి డీటీకి మరియు వ్యవసాయ శాఖ అధికారి ఏవో కి ఫిర్యాదు పత్రం అందజేశారు. మండలం లోని మిర్చి రైతుల పంటకు సరైన గిట్టుబాటు ధర లభించక రైతులు అధిక మొత్తంలో నష్టపోతున్నారని వాపోయారు. అలాగే పెట్టుబడి పేరుతో రైతులను మోసం చేస్తున్న దళారులు అనగా వేరే ప్రాంతం నుండి వచ్చిన వ్యాపారస్తులు రైతులకు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చాక తక్కువ ధరకి కొనుగోలు చేస్తున్నారు. అంతేకాకుండా వారు మిర్చి కనుగోలు చేయడానికి ఎలాంటి ఈ లైసెన్సులను కలిగి లేరని అధికారులకు ఫిర్యాదులో తెలిపారు. అదేవిధంగా కాటాకు గవర్నమెంట్ వేసిన సీలు లేదన్నారు. గవర్నమెంట్ కి చెస్ రూపంలో చెల్లించవలసిన రుసుము కూడా చెల్లించడం లేదని పేర్కొన్నారు. పక్క రాష్ట్రము నుండి వచ్చి చర్ల లో నివాసం ఉంటున్న ఒక వ్యాపారి ఇలాంటి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్నారన్నారు. రైతులకు పెట్టుబడి పేరుతో అధిక మొత్తంలో మోసం చేస్తూ మిర్చి వ్యాపార దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారన్నారు. అంతేకాకుండా ఆంధ్రకు చెందిన తాడేపల్లిగూడెం నుండి కూడా కొంతమంది వ్యాపారస్తులు వచ్చి తక్కువ ధరకు మిర్చి కనుగోలు చేస్తున్నారని బిఎస్పి నాయకులు అధికారులకు తెలిపారు. అధికారులు స్పందించి మిర్చి రైతులకు మంచి గిట్టుబాటు ధర ఇప్పించి వ్యాపారం పేరుతో రైతులను మోసం చేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన మిర్చి కనుగోలు వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ నాయకులు గణేష్ చారి కోరారు. అయన వెంట బీఎస్పీ కార్యకర్తలు వున్నారు.

# ములుగు వార్త

## వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలి

**డి ఈ పులుసం నాగేశ్వరరావు**



**ములుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా మరియు మహాశివరాత్రి డ్యూటీస్ సందర్భంగా వెంకటాపూర్ సెక్షన్ స్టాఫ్ అందరికీ సేఫ్టీ జాకెట్ హెల్మెట్ మరియు టూల్ కిట్స్ డి ఆపరేషన్ ములుగు ,పులుసం నాగేశ్వర్ రావు గారు ఇవ్వడం జరిగింది. అదే విధంగా సమ్మర్ లో పెరిగే లోడు కు అనుగుణంగా ఓవర్ లోడ్ లు సమస్య రాకుండా మరియు అంతరాయం లేని విద్యుత్ వినియోగ దారులకు అందించాలని స్టాఫ్ నీ ఆదేశించడం జరిగింది. ఈ కార్య క్రమంలో ములుగు ఏడీఈ వేణుగోపాల్ , వేంకటాపూర్ ఏఈ రమేష్, సబ్ ఇంజనీర్ సాంబరాజు, లైన్ ఇన్స్పెక్టర్ రమేష్ ,లైన్మెన్ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో ది బెస్ట్ నర్సరీ

**మల్లంపల్లి నర్సరీలో 100 శాతం మొక్కల పెంపకం**

**మొక్కల పెంపకంలో పట్టు వదలని పంచాయతీ కార్యదర్శి**

**జిల్లాలోనే మొదటి స్థానంలో మల్లంపల్లి**

**కార్యదర్శి పోలు రాజును అభినందిస్తున్న గ్రామస్తులు**

**ములుగు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని నర్సరీలో 100 మొక్కల పెంపకం జరుగుతుంది. ఆ గ్రామానికి చెందిన పట్టు వదలని విక్రమార్కునిగా పంచాయతీ కార్యదర్శి, ఇన్చార్జి ఎంపీఓ పోలురాజు నిబద్ధతతో పనిచేయడంతోనే నర్సరీలో మొక్కలు జీవం పోసుకుంటున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఆయన చేస్తున్న సేవలను ఆ జిల్లా అధికారులతో పాటు మండల అధికారులు గ్రామస్తులు అభినందిస్తున్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గతంలో రాష్ట్రస్థాయి జాతీయస్థాయి అవార్డు సైతం ఆయన కృషితోనే గెలుపొందారు. నర్సరీలో ఇప్పటివరకు 12,000 వివిధ రకాల మొక్కలు కానుగ, పైడితంగేడు, చింత, గులాబీ, గుల్మోహర్, జామ, కోమా గన్నేరు, మల్లె, అంకూర్ పండు, మునగ తదితర చెట్లను పెంచుతున్నారు. నర్సరీలో అన్ని రకాల మొక్కలు 100 జర్మినేషన్ అయ్యేవిధంగా కావలసిన అంశాలను పరిస్థితులను సృష్టిస్తూ వాటికి షేడ్ నెట్ ఏర్పాటు చేస్తూ ఎండ తాకకుండా చర్యలు తీసుకుంటున్నారు. పంచాయతీ కార్యదర్శి పోలురాజు పర్యవేక్షణలో వాచర్ మోయునుద్దీన్ ప్రతిరోజు ఉదయం సాయంత్రం వాటరింగ్ చేస్తూ మండలంలో మరియు జిల్లాలో 100 జర్మినేషన్ వచ్చిన నర్సరీ అంటే మల్లంపల్లి అనే చెప్పే విధంగా కృషి చేస్తున్నారు. కార్యదర్శి పోలురాజు గ్రామానికి వచ్చిన నాటి నుండి ఉదయం నర్సరీకి రాకుండా ఏనాడు లేరు. ప్రతిరోజు ఉదయం నర్సరీని సందర్శించి మొక్కలు ఎదుగుదలను కావలసిన చిట్కాలు మార్గాలను వాచరికి వివరిస్తూ ఉంటారు. గ్రామానికి వచ్చిన తరువాత మొదట నర్సరీని సందర్శించిన అనంతరమే గ్రామంలోని పారిశుద్ధ్య చర్యలతో పాటు మిగతా పనులు చూసుకుంటారు. పంచాయతీ కార్యదర్శి సృజనాత్మకతతో ప్లాస్టిక్ బాటిల్స్ తో ఐ లవ్ యూ మల్లంపల్లి అని వాడి పారేసిన బాటిల్స్ వాటర్ బాటిల్స్ తో అక్కడ రాయడం జరుగుతుంది. అలాగే గ్రామంలో రియూస్ ప్లాస్టిక్ అని కార్యక్రమం చేపడుతూ అక్కడికి వచ్చిన అధికారులను ఇంకా కొంత సేపు ఉందామా అనే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేస్తూ ప్రజా ఉపకారమైన కార్యక్రమాలు చేపడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి పోలురాజు నర్సరీలో మొక్కలే కాకుండా వివిధ రకాల కూరగాయలైన టమాట, పాలకూర, చుక్కకూర, ఆకుకూరలు కూడా పెంచుతున్నారు. ఎవరైనా అధికారులు వచ్చి చూసి మెచ్చుకునేలా ఇక్కడి నర్సరీ ఉంది. ప్రతి అధికారి మల్లంపల్లి నర్సరీని చూసి ది బెస్ట్ నర్సరీ అనీ అనాల్సిందే నని అదే గ్రామ ప్రజలు అధికారులు అంటున్నారు. ఏది ఏమైనా ములుగు జిల్లాలోనే ఒక నిబద్ధతగల పంచాయతీ కార్యదర్శి గా పేరు తెచ్చుకుంటూ మేజర్ గ్రామపంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు.

# దళితుల భూములకు రక్షణ కల్పించాలి

**తడికల శివకుమార్ బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్,**
**భద్రాచలం నియోజకవర్గం అదనపు ఇన్ చార్జ్ .**

**వాజేడు ప్రభాత వార్త** దళితుల భూములకు ప్రభుత్వ రెవిన్యూ యంత్రాంగం రక్షణ కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్,భద్రాచలం నియోజకవర్గ అదనపు ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు సోమవారం నాడు వాజేడు మండలంలోని పలు పార్టీ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వాజేడు వచ్చిన ఆయనకు అరుణాచల పురం దళితులు వాజేడు మండలం లో అరుణాచల పురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 21 లోగల 8.60 తమ భూమిని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అడిగితే మేం ఆదివాసులమని బెదిరిస్తున్నారని అందుకు రెవిన్యూ సర్వేయర్ మద్దతుగా నిలుస్తున్నాడని పిర్యాదు చేశారు. ఈ విషయమై సంఘటనా స్థలానికి స్వయంగా పార్టీ శ్రేణులతో కలిసి వెల్లి పరిశీలించి న బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ ఆ విషయాను సారమై సోనవారం పత్రికా ప్రకటన చేస్తూ తక్షణమే భాదిత దళిత కుటుంబ సభ్యుల వ్యవసాయ భూమికి రక్షణ కల్పించాలని కోరారు,ఆక్రమించేందుకు ప్రయత్నం చేసిన సదరు వ్యక్తులపై పోలీసు లు కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14,16,17,21 ప్రాథమిక హక్కుల ప్రకారం ,అసైండ్ మెంట్ ల్యాండ్ యాక్ట్ ప్రకారం దళితుల కు అంటరానితనం నిర్మూలన కొరకు కేటయించ బడిన భూములను ప్రయివేటు వ్యక్తులకు అధికారులు ధారాదత్తం చేస్తుంటే చూస్తూ



ఊరుకోమని హెచ్చరించారు. దళితులైన సప్పిడి సమ్మయ్య తండ్రి పేరు రామయ్య,సప్పిడి రాంబాబు తండ్రి రామయ్య,కుమ్మరి సారమ్మ భర్త ఏసు,సప్పిడి సాంభ శివరావు తండ్రి సమ్మయ్య,సప్పిడి నాగరాజు తండ్రి ముత్తయ్య అను వ్యక్తుల సాగులో ఉన్న సర్వే నంబర్ 21 విస్తీర్ణం 8.60 సెంట్లు గల సాగు భూమి ని ఆక్రమించేందుకు ప్రయత్నం చేసిన చిక్కుడు భుజంగం రావు అను వ్యక్తి ని,అందుకు సహకరించేలా వ్యవహరించిన సర్వేయర్ పై మండల తహసీల్దారు విచారణ జరిపి తగు శాఖాపరమైన. చర్యలు తీసుకోవాలని అన్నారు.లేని ఎడల బాదిత ప్రజల తో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్,నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వాజేడు మండల ఇన్ చార్జ్ కుమ్మరి రాంబాబు,నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్ చార్జ్ జనగం కేశవ్ రావు, సప్పిడి సాంబశివరావు, రాంబాబు, బాబు, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట సుముహూర్త ఆహ్వాన పత్రికా కార్యక్రమం

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం ,:*



ఏ టూర్ నాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ నందు ఎంతో వైభవంగా నిర్మించిన హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట సుముహూర్త కార్యక్రమాన్ని సోమవారం ఎంతో వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగాభద్రకాళి దేవస్థానం ఆలయ అర్చక బృందం శ్రీ రామకృష్ణ వారి ఆధ్వర్యంలో దివ్య సుముహూర్తమును ఏప్రిల్ 16వ తారీకు బుధవారం రోజున ఉదయం పదకొండు గంటల 8 నిమిషములకు అనురాధ నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవమును భక్తజన సమూహ కరతాల ధ్వనుల మధ్య శ్రీ హరిహర సుతుడుకలియుగవంతుడైన అయ్యప్ప స్వామి వారి ఆజ్ఞ గా శిరసా వహించి సుముహూర్తమును నిర్ణయించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ బొలుసానిగౌరీ శంకర్ , ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బోడ సత్యం, కోశాధికారి పర్వతాల లాలయ్య, అజ్మీర సమ్మయ్య వంగరి గోపి గద్దె జయకృష్ణ, చింత సాంబయ్య, పిన్నింటి యాదిరెడ్డి,( తాడ్వాయి) సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, శివాలయం కమిటీ మాజీ చైర్మన్ తాడూరి రఘు, నూక ప్రభాకర్ , బచ్చుసత్యనారాయణ పాలకుర్తి పాపన్న, మోడెం రమేష్ ఎగ్గడి వెంకటేశ్వర్లు,బ చ్చుసతీష్ ,అగ్గు నారాయణ ,పూజకిషోర్ తునికి శంకర్, శ్రీనివాస్ డీజే బోర్ నర్సాపూర్, శివ కేశవులు , నరసింహారావు గురుస్వామి (మల్లూరు), దొడ్డ కృష్ణ ,ఆకుల రంజిత్, ఆదినారాయణ, గండేపల్లి సత్యం, వినుకొల్లు చక్రవర్తి, కార్తీక్, గండేపల్లి నరసయ్య, వెలకుర్తి లక్ష్మ నా చారి, గాద వెంకన్న, బచ్చు నరసింహారావు, వెలగందుల నరసింహారావు పర్వతాల అన్వేష్,ఆలయ నిర్మాణ దాతలు వివిధ మండలాల అయ్యప్ప గురుస్వాములు అయ్యప్ప భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది
## ఇకనైనా సరైన కార్యాచరణతో కదలండి

**ములుగు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** యువత, దేశానికీ ఉజ్వల భవిష్యత్తు కావాలంటే సరైన దిశగా కార్యాచరణకు ఈవేళే శ్రీకారం చుట్టండి" అని శ్రీకాంత్ గౌడ్ యువతకు పిలుపునిచ్చారు. యువతను ద్దేశించి సోమవారం జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ భారతదేశ జనాభాలో 73శాతం యువత ఉన్నారు. 35 ఏళ్ల పైబడిన వారికున్న ఆరుశాతంతో పోలిస్తే 94 శాతం భవిష్యత్తు యువతదే. 5,000 సంవత్సరాల అవిచ్ఛిన్న సంస్కృతి, నాగరికతకు యువతే వారసులు. భారత్ను అగ్రరాజ్యంగా మార్చే కృషిలో యువతే కీలక భాగస్వాములు. స్వాతంత్ర్యానంతరం ఎన్ని లోపాలు, సవాళ్లు ఉన్నా మనం ఒక దేశంగా నిలదొక్కుకున్నాం. ప్రజాస్వామ్యాన్ని, సమైక్యతను, లౌకికవాదాన్ని పెంపొందించు కున్నాం. ఆర్థికమాంద్యాన్ని అధిగమించి అభివృద్ధి పథంలో వేగం పుంజుకుంటున్నాం.యువత, దేశానికి ఉజ్వల భవిష్యత్తు కోసం సంపదసృష్టిలో భాగస్వాములు కావాలి. నాణ్యమైన విద్య, నైపుణ్యాలు ఉంటేనే సాధించగలరు. మన భవిష్యత్తును మలచుకునేందుకు యువత అంత సంసిద్ధులు కాకపోతే అభివృద్ధిని, రాజ్యాంగం ఇచ్చే గ్యారంటీలను అందుకోలేరు. జ్ఞానం, నైపుణ్యాలు ఉన్నవారిదే, సమాజానికి వస్తువుల్ని, సేవల్ని ఉత్పత్తి చేయగలిగినవారిదే ఈవేళ భవిష్యత్తు. నాణ్యమైన విద్య, నైపుణ్యాలను సంపాదించాక కూడా యువత రాజకీయాలలో ఆసక్తిని చూపుతూ బాధ్యతాయుతమైన పౌరునిగా, ఓటరుగా రూపుదిద్దుకోవాలి. గాంధీజీ చెప్పినట్టు... రాజకీయాలు జీవితంలోని ప్రతి రంగంలోనూ వ్యాపించి, మన చుట్టూ ఉన్న పరిస్థితులను మెరుగుపరిచేందుకు యువత రాజ కీయాల్లో చురుగ్గా పాల్గొనాల్సిందే. కానీ అధికార, ముఠా రాజ కీయాలను, రోజువారీ దూషణల, ద్వేషాల రాజకీయాలను తలకెక్కించు కోకండి. రాజకీయాలు సమాజానికి సేవకునిగా ఉండాలి తప్ప సమాజానికి యజమానులుగా మారకూడదని గుర్తించాలి. రాజకీయాలు మన జీవితంలో కీలకపాత్ర పోషిస్తాయి తప్ప మన జీవితాల మీద ఆధిపత్యం చెలాయించ కూడదు. తలెత్తుకుని హుందాగా జీవిస్తూ, మీ శక్తిసామర్థ్యాలను వికసింపజేసుకోవటం కోసం మాత్రమే యువత జీవితం.

# పంటను ధ్వంసం చేసిన అడవిపందులు

**కాయకష్టం చేస్తె చేతికందిన పంట పోయె**
**లబో దిబో మని రైతుకుటంబం విలపించె**
**అటవీశాఖ అధికారులు పట్టించు కోవాలె**
**అప్పుచేసి పంటవేస్తె పందులు నాశనంచేసె.**



**తాడ్వాయి ప్రభాతవార్త (24 ఫిబ్రవరి)** కాయకష్టం చేసి తాడ్వాయికి చెందిన సదానందం అనేరైతు కుటుంబం ఆరుతడి పంటను వేశారు అడవి పందులు పంటచేన్ను నాశనం చేశాయని విలపించసాగారు. ఆకుటుంబం తెలిపిన వివరాలు మండలంలోని ఇంధిరానగర్ కు చెందిన ఈదు నూరి సదానందం బబ్బెర, మినుము పంటవేసెను.చేతికొచ్చిన సమయానికి పంటను అడవి పందులు పడినాశనం చేశాయి. అని సదానందం కుటుంబం బోరున విలపించారు. పంటసాగు కోసం తెలసిన వాళ్లవద్ద అప్పుచేసి పంటవేసినట్లు తెలిపారు. నాలుగురోజుల కింద రాత్రిసమయంలొ పంటకాపలాకు వెల్లాను అప్పటికె పందులు చేనులోకి చొరబడి నాశనం చేశాయి. తెల్లారి చూస్తె బొబ్బర, మినుము పాడైందని సదానందం తెలిపారు.చేతికందిన పంటను అటవీజంతువులు నాశనం చేసె, ఇప్పుడు తెచ్చిన అప్పు ఏవిధంగా చెల్లించాలని ఆ కుటుంబం కన్నీటిపర్యంతం అయింది. అటవీశాఖ అధికారులు పంటను సందర్శించి పరీలించి మా కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని అటవీశాఖ అధికారులను కోరారు. ఆ పంట పలితం పైనె ఆదారపడి ఉన్నామని తెలిపారు.

ఏటూరునాగారం వార్త

# స్నేపర్ డాగ్ టీం తనిఖీలు

*వాజేడు ప్రభాతవార్త*



మండల పరిధిలోని ధర్మవరం పేరూరు గ్రామాల్లో సోమవారం స్నీపర్ దాగ్ టీం తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. వెంకటా పురం సిఐ బండారు కుమార్ , పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యం లో నార్కోటిక్ స్నిపర్ డాగ్ టీమ్ తో గ్రామాలలో కిరాణా దుకాణాలు, పరిసరాలు, చతిస్గడ్ నుండి వచ్చిపోయే వాహనాలను క్షుణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా గంజాయి ఇతర మాదకద్రవ్యాలు అమ్మిన సేవించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ మరియు సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు

# సేఫ్టీ కిట్స్ అందజేత

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



విద్యుత్ శాఖ సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మరియు మహాశివరాత్రి విధి నిర్వహణ సందర్భంగా వెంకటాపూర్ విద్యుత్ శాఖ సిబ్బందికి సేఫ్టీ జాకెట్, హెల్మెట్ మరియు టూల్ కిట్స్ డి ఆపరేషన్ ములుగు పులుసం నాగేశ్వర్ రావు అందించారు. అదేవిధంగా సమ్మర్ లో పెరిగే లోడు కు అనుగుణంగా ఓవర్ లోడ్ లు సమస్య రాకుండా మరియు అంతరాయం లేని విద్యుత్ వినియోగదారులకు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏడీఈ వేణుగోపాల్, వెంకటాపూర్ ఏఈ రమేష్, సబ్ ఇంజనీర్ సాంబరాజు, లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్మెన్ రాజేష్ మరియు సిబ్బందిలు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు దాతృత్వ గుణం అలవర్చుకోవాలి



**వాజేడు ప్రభాత వార్త** సమాజంలో ప్రతి వ్యక్తి దాతృత్వ గుణాన్ని అలవర్చుకోవాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వర రావు అన్నారు. వాజేడు మండలంలోని అరుణాచలం పురం ప్రాథమిక పాఠశాలలో కీర్తిశేషులు బోధ బోయిన సుబ్బయ్య గారి ఆరవ వర్ధంతి కార్య క్రమంలో ఎంఈఓ పాల్గొన్నారు. సుబ్బయ్య కుమారుడైన పరమేశ్వరరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్నారు. తన తండ్రి స్మారకార్థం పాఠశాల విద్యార్థులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేసి సుబ్బయ్య గారి జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులందరికీ ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ సమాజంలో నీ వ్యక్తులు పరమేశ్వర రావును ఆదర్శంగా తీసుకొని దాతృత్వ గుణాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల సిఆర్పిలు ఉపాధ్యాయులు పోరికా స్వరూప్ సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సాయమ్మ, మడకం భీమయ్య ఉపాధ్యాయులు కౌసల్య, చంద్ర లీల మంగ ఈశ్వరి లు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వ్యవహారాలపై విచారణ జరిపించాలి:జర్నలిస్టుల పోరాట ఐక్య వేదిక

*ఫిబ్రవరి 24. ప్రభాతవార్త బాలసముద్రం :*

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వ్యవహారాలపై విచారణ జరిపి ప్రభుత్వ స్థలంలో, ప్రభుత్వ నిధులతో నిర్మించబడిన ఈ సంస్థ ప్రాథమిక జర్నలిస్టులందరికీ ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల పోరాట ఐక్యవేదిక కన్వీనర్ నాంపల్లి నంబుద్రిపాద్ నేతృత్వంలో అడక్ కమిటీ సభ్యుల బృందం జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు సోమవారం ఫిర్యాదు చేశారు. 199091 సంవత్సరంలో వరంగల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు అయింది. అప్పటి కార్యవర్గం ప్రెస్ క్లబ్ భవన భిన్నలం నిర్మాణం కోసం చేసిన విజ్ఞాపనల మేరకు జిల్లా అధికార యంత్రాంగం బాలసముద్రం ప్రాంతంలో స్థలం కేటాయించింది. అనంతరం భవన నిర్మాణంకోసం స్థానిక ప్రజా ప్రతినిధులు కేటాయించిన శాసనసభ, పార్లమెంట్ అభివృద్ధి నిధులు, ప్రభుత్వ నిధుల ద్వారా అంచలంచెలుగా ప్రెస్ క్లబ్ భవనాన్ని పూర్తి చేసుకోవటం జరిగింది. ఈ భవనం గ్రేటర్ వరంగల్ పరిధిలోని ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమానికి వేదికగా నిలవాల్సి ఉండగా ప్రెస్ క్లబ్ పాలకవర్గాల జేబులు నింపేందుకు మాత్రమే ఉపయోగపడుతూ వస్తున్నది. గత కొన్నేళ్లుగా ప్రెస్ క్లబ్ భవన సముదాయంలోని కొన్ని గదులను వాణిజ్య, వ్యాపార సంస్థలకు అద్దెకు ఇవ్వటం జరిగింది. తద్వారా నెలకు సుమారు మూడు లక్షల రూపాయల పైగా ఆదాయం ప్రెస్ క్లబ్ కు సమకూరుతున్నది. క్లబ్ పూర్వ అధ్యక్షుడు, కార్యదర్శి సుమారు 48 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని, అందుకు సంబంధించి లెక్కలు చెప్పటంలేదని, ప్రస్తుత కమిటీ పూర్వ అధ్యక్షుడు, కార్యదర్శులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా వారిపై 420 సెక్షన్ కింద కేసు నమోదు చేయించినట్టు సభ్యులకు వెల్లడించింది. ప్రస్తుత కమిటీ (ఈ కమిటీ కాల పరిమితి కూడా పూర్తయింది)లో చెక్ పవర్ కలిగిన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ఏకమై క్లబ్బు అద్దెల రూపంలో వచ్చిన డబ్బులతో పాటు, చిట్ ఫండ్ పొదుపు ద్వారా వచ్చిన డబ్బును కమిషన్ల కోసం పనులు చేపిస్తున్నట్లు చూపిస్తూ విచ్చలవిడిగా ఖర్చు చేశారు. పనుల పేరిట, ఇతరత్రా వ్యవహారాల పేరిట నిధుల దుర్వినియోగాన్ని నిలదీసిన వారిపై చర్యలు తీసుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. అభివృద్ధి పనులు చేపట్టాలంటే తొలుత కార్యవర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తీసుకొని, సంబంధిత అంశాన్ని సర్వసభ్య సమావేశం ముందు ఉంచి సదరు తీర్మానానికి ఆమోదం పొందాల్సి ఉండగా, కార్యవర్గం, సర్వసభ్య సమావేశాలతో నిమిత్తం లేకుండానే నిధుల ఖర్చుకు సంబంధించి లెక్కలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుత కార్యవర్గ పదవీకాలం పూర్తి అయిపోయినప్పటికీ పదవుల్లో కొనసాగుతూ ప్రెస్ క్లబ్ డబ్బులను ఇష్టం వచ్చిన విధంగా ఖర్చు చేస్తున్నారు. కనుక ప్రెస్ క్లబ్ వ్యవహారాలపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి బాధ్యుల పై చర్యలు తీసుకోవటంతో పాటు ప్రెస్ క్లబ్ కొత్త కార్యవర్గం ఏర్పాటుకు సహకరించాలని కోరుతున్నాం. ప్రభుత్వ స్థలంలో, ప్రభుత్వ నిధులతో ఏర్పడిన ప్రెస్ క్లబ్ పాత్రికేయులందరికీ ఉపయోగపడేలా ఉండాలన్నది, ప్రజా ప్రతినిధుల, ప్రభుత్వ ఉద్దేశం. అయితే ప్రెస్ క్లబ్ కార్యవర్గాలు, ప్రాథమిక సభ్యుల సంక్షేమాన్ని విస్మరించి, వారికి ప్రెస్ క్లబ్ లో సౌకర్యాలు అందుబాటులో లేకుండా చేసి దానిని ఒక వ్యాపార వస్తువుగా మార్చివేశారు. ఈ విషయాలపై విచారణ జరిపి ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత మీపై ఉంది అని జర్నలిస్టుల పోరాట ఐక్య వేదిక సభ్యులు కలెక్టర్ ప్రావిణ్యకు వినతి పత్రం ద్వారా తెలియజేశారు.



## ప్రజా వినతుల పరిష్కారం పై దృష్టి సారించండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**ప్రజావాణి ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తుల స్వీకరణ...**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ప్రజా వినతుల పరిష్కారం పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తు లను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా...... ఇంజనీరింగ్....13,హెల్త్ సానిటేషన్.....08,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)10, టౌన్ ప్లానింగ్....33, మంచినీటి సరఫరా.01 మొత్తం 65 ఫిర్యాదులు స్వీకరించారు ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర ,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, బయలజిస్ట్ మాధవ రెడ్డి హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## గోశాలలో సామూహిక విష్ణుసహస్ర నామ పారాయణం

**గోమాతల చెంతన ఏకాదశి వేళ సామూహిక పఠనం**

**భక్తుల్ని భగవంతునికి దగ్గర చేర్చేది విష్ణు సహస్ర నామ పఠనమే .**

**పూజారులు లక్ష్మణస్వామి గర్నపెల్లి సుధాకర్**

*వరంగల్ కలెక్టరేట్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*

సకల దేవతలకు ఎంతో ఇష్టమైన విష్ణుసహస్ర నామం 1000 నామాలతో కూడుకున్న విష్ణుసహస్ర నామంగా ప్రతీతి. భక్తుల్ని భగవంతునికి దగ్గరగా చేసి కోరుకున్న కోరికలు తీర్చి మనఃశాంతిని అందించే అతి సులువైన ఖర్చు లేని మార్గంగా విష్ణు సహస్రనామ పఠనాన్ని చెప్పవచ్చునని పూజారులు లక్ష్మణస్వామి గర్నపెల్లి సుధాకర్ తెలిపారు. సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరానికి చెందిన విష్ణుసహస్ర నామం గ్రూప్ సభ్యులు గిర్మాజీపేటలోని గోవిందాద్రి గోశాలలో సామూహిక పారాయణం లాంఛనంగా ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గోమాతల చెంతన ప్రతి ఏకాదశి రోజున ఉదయం 9 గంటలకు సామూహికంగా పారాయణం చేస్తూ స్వామివారి సేవలో సభ్యులు తరిస్తున్నట్లు పేర్కొన్నారు. 100 సార్లు విష్ణుసహస్ర నామ పారాయణం చేస్తే ఎంత ఫలితమో ఒక్క ఏకాదశి రోజున పారాయణం చేస్తే అంత ఫలితం దక్కుతుందని స్పష్టం చేశారు. 100 సార్లు ఏకాదశి రోజున పారాయణం చేస్తే ఎంత ఫలితమో ముక్కోటి దేవతలు కొలువైన గోమాతల సన్నిధిలో ఒక్కసారి పారాయణం చేస్తే అంత ఫలితం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విష్ణుసహస్ర నామం గ్రూప్ సభ్యుల ప్రగాఢ విశ్వాసంతో పాటు అదేవిధంగా పూరి జగన్నాథుని ఆలయంలో ప్రతినిత్యం పారాయణం చేసే విష్ణుసహస్ర నామంను ప్రత్యక్షంగా ప్రతి రోజు స్వయంగా గోమాత వచ్చి శ్రద్ధగా ఆలకించే విషయం జగమెరిగిన సత్యమేనని గోవిందాద్రి గోశాలలో పూజారి లక్ష్మణస్వామి సహకారంతో గర్నెపల్లి సుధాకర్, విష్ణుసహస్ర నామ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణంలో ఏకాదశి వేళ ఈ పారాయణం నిర్వహిస్తున్నారు. ప్రతి ఏకాదశి రోజున దాతల సహాయ సహకారాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించి దాతల పేరున ప్రసాద వితరణ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పారాయణంలో కార్యక్రమంలో సభ్యులు శార్వాణి, మాధవి, లావణ్య, శివప్రసాద్, డి.పూర్ణ, వెంకటేశ్వర్లు, బుచ్చన్న, ప్రవీణ్, రామేశ్వర్, హరిప్రసాద్, విజయ్ కుమార్, రవీందర్, రమేష్, అశోక్, శంకర్ లతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ సహస్ర నామాలు పఠిస్తూ స్వామివారి సేవలో తరిస్తున్నారు.



## పోటాపోటీగా... ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**సోషల్ మీడియాలో హల్చల్ ప్రచారం**

**ఇంటింటికి అభ్యర్థులకరపత్రాలు**

*భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*

పోటా పోటీగా ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా మద్దతు దారుల జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల జరగనున్నందున కరీంనగర్ మెదక్ నిజాంబాద్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు విషయం విధేయతమే జాతీయ పార్టీల కాంగ్రెస్, బిజెపి, అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా గట్టి పోటీ



ఉన్నదని గమనించిన జాతీయ పార్టీ సంబంధిత నియోజకవర్గ మండల గ్రామ స్థాయి నాయకులు మండల పరిధిలో ఉన్న పట్టభద్రులను ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పట్టభద్రుల ఇంటింటికి కరపత్రాలు అందజేయడంతో ఎన్నికల ప్రచారం వేడెక్కింది. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రామాల్లో ఉన్న పట్టభద్రులను పట్టించే కరువయేది.. కానీ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల అనుచర గణం, తోపాటు పార్టీ నాయకులు ప్రచారంలో పాలుపంచుకోవడంతో పట్టభద్రులు అయోమయంలో ఉన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్సీలు పట్టభద్రుల సమస్యలు చూసిన పాపాన పోలేదని గత ఎన్నికల్లో పాల్గొన్న పట్టభద్రులు వాపోతున్నారు. సోషల్ మీడియాలో ఎమ్మెల్సీ అభ్యర్థుల పై ఒకరిపై ఒకరు దుష్ప్రచారం చేసుకోవడం ఏ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో జరగలేదని పట్టభద్రులు గుసగుసలు గా మాట్లాడుకోవడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. జాతీయ పార్టీల సంబంధిత కార్యకర్తలు ప్రచారం చేయడంతో ఎమ్మెల్సీ ఎన్నికల విజయం ఎవరిని వరిస్తుందో ఎన్నికల ఫలితాలు నిర్ణయిస్తాయని తెలుస్తుంది

## అల్ఫోర్స్ అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డి నీ ఎమ్మెల్సీ అభ్యర్థి గా గెలిపిద్దాం..శీలం అనిల్ కుమార్.

*ఎల్కతుర్తి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*

ఎల్కతుర్తి మండల కేంద్రంలో అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్,మెదక్, ఉమ్మడి జిల్లాల్లో నీ నిరుద్యోగ సమస్యలను పరిష్కరించే వ్యక్తిగా,పట్టభద్రుల సంక్షేమానికి ప్రభుత్వం బలపరిసిన అభ్యర్థిగా మీ



నరేందర్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని శ్రీ పొన్నం ప్రభాకర్, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు ఎల్కతుర్తి లో విరనారాయన పూర్ లో ఇంటి ట వెళ్లి ప్రచారం చేస్తున్నారు వారిలో గ్రామ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు ఎల్కతుర్తి గ్రామశాక అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ తో పాటు అల్ఫర్స్ ప్రిన్స్ పాల్ సత్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండ సుమన్ గౌడ్ నియోజకవర్గ నాయకులు శనిగరపు సాహు గొడిశాల అర్జున్ గౌడ్ పాక రమేష్ అంబాలా రాజ్ కుమార్ ప్రదీప్ గౌడ్ గొడిశాల వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## ఎస్సై ప్రవీణ్ కుమార్ కు కృతజ్ఞతలు. బాధితురాలు..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని కేషాపూర్ గ్రామానికి చెందిన కాస్పద నాగమణి గత రెండు నెలక్రితం ఒప్పో షార్ట మొబైల్ పొడగొట్టుకోగా స్థానిక పోలీస్ స్టేషన్లో బాధిరాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ పోలీసుల ఆధ్వర్యంలో బాధితురాలి ఒప్పో ఫోన్ విలువ 15000/ కాగా పోలీస్ వారు సిఈఐఆర్ టెక్నాలజీ ఉపయోగించి బాధితురాలి ఫోన్ ని ట్రేస్ చేసి సోమవారం రోజున బాధితురాలికి పోన్ అందినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమములో ఎస్సై ప్రవీణ్ కుమార్ తో పాటు పి ఎస్సై గోవర్ధన్ ఉమెన్ కానిస్టేబుల్ సిఐ అర్ ఐ ఆపరేటర్ ఉన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*ఫిబ్రవరి 24, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి అని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. పీఓలు, ఏపీఓ, ల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డిఆర్ఓ విజయలక్ష్మి,, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి బాలకృష్ణ, సూపరిండెంట్ రంజిత్, ఎన్నికల శిక్షకులు,పిఓలు ఓపీవోలు తదితరులు పాల్గొన్నారు.




## డంప్ యార్డు నుండి వచ్చే దుమ్ము,పొగ నియంత్రణకు చర్యలు

**బయో మైనింగ్ బలోపేతం చేసి స్థానికులకు హాని కలుగకుండా చర్యలు......**

**డంప్ యార్డుకు చెత్త తగ్గింపే లక్ష్యం గా 6 బయో కంపోస్టు యూనిట్ ల ఏర్పాటు**

**డంప్ యార్డును క్షేత్రస్థాయిలో సందర్శించిన మేయర్ గుండు సుధారాణి**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

డంప్ యార్డు నుండి వచ్చే పొగ నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి అన్నారు. రాంపూర్ లో ఉన్న డంప్ యార్డును సోమవారం మేయర్ గుండు సుధారాణి క్షేత్రస్థాయిలో సందర్శించి కొనసాగుతున్న బయో మైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజురాబాద్ లోని సిర్సపల్లిలో 9 మ్యూన్సీపాలిటీల చెత్త సేకరణకు ఇంటిగ్రేటెడ్ సాలీడ్ వేస్ట్ మనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించడంపై ఆయనకు మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ డంప్ యార్డు వల్ల స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఇందుకోసం డంప్ యార్డు చుట్టూ ఎత్తుగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడంతో పాటు 10 ఫీట్ల మేరకు ప్లాంటేషన్ చేపట్టడం డంప్ యార్డు మధ్యలో రోడ్డు ఏర్పాటు చేస్తామని బయో మిథనైజేషన్ ప్రక్రియ ద్వారా వచ్చే ఎండ్ ప్రొడక్ట్స్ (అంత్య ఉత్పన్నాలు) ను వెంటనే అక్కడ నుంచి తరలించడం, ఇప్పటికే అక్కడ పేరుకు పోయి ఉన్న గార్బేజ్ ను కొత్తగా రెండు బయో మిథనైజేషన్ ప్లాంట్లను ఏర్పాటు చేసి అక్కడికి తరలించడంతో పాటు ఈ ప్రాంతాన్ని శుభ్రం చేయడం, 4 బోర్ వెల్స్ ఏర్పాటు చేసి పొగరాకుండా ఉండడానికి వీలుగా 3 వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసి, ఎప్పటికపుడు నీటిని చల్లుతూ పొగ, దుమ్ము , ధూళి రాకుండా చూడాలని డంప్ యార్డుకు చెత్తను తరలించే డ్రైవర్ ల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేయాలని, డంప్ యార్డు ఆవరణలో ఔషధ మొక్కలను నాటడం, ప్రస్తుతం ఇక్కడ పనిచేయకుండా ఉన్న హిటాచి మిషన్ కు వెంటనే మరమ్మత్తులు పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని, డంప్ యార్డులో రూ.4 కోట్ల వ్యయంతో యంత్రాలు ఏర్పాటు చేసి బయో మైనింగ్ ను బలోపేతం చేస్తూ చెత్త తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు ప్రతి రోజు నగరం నుండి డంప్ యార్డుకు వచ్చే చెత్తను తగ్గించడానికి నగర వ్యాప్తంగా 510 టన్నుల సామర్థ్యం గల 6 బయో కంపోస్టు యూనిట్ లతో పాటు, పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్, బాలసముద్రం ప్రాంతాల్లో ఏర్పాటు చేసి డిసెంట్రలైజ్ గా ఎరువును తయారు చేస్తున్నామని మేయర్ గుండు సుధారాణి అన్నారు. బల్దియా వ్యాప్తంగా లక్ష్మీపురం మార్కెట్, బాలసముద్రం (ఎల్ఐసి) మార్కెట్, కాజీపేట మార్కెట్ ప్రాంతాలలో బయో మిథనైజేషన్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి మార్కెట్ వ్యర్థాలు ఆహార వ్యర్థాలు బయటకు వెళ్లకుండా అక్కడే గ్యాస్ ను ఉత్పత్తి చేస్తున్నామనీ అన్నారు. ప్రతి వార్డుకు ఒక డిసెంట్రల్ విండ్రో కంపోస్టు యూనిట్ ను ఏర్పాటు చేసి అక్కడే చెత్తను వేరు చేసి తడి చెత్తను ఎరువుగా మార్చడం, పొడి చెత్తను డి ఆర్ సి సి కేంద్రాలకు తరలించి చెత్త డంప్ యార్డుకు చేరకుండా చర్యలు చేపట్టనున్నట్లు మేయర్ తెలిపారు.



## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికే మద్దతు: జేపీసీ

*భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే జేఏసీ మద్దతిస్తుందని తెలిపారు. సోమవారం రోజున మండల జేఏసీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల జేఏసీ అధ్యక్షులు డ్యాగుల సారయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసి కుల గణ చేస్తూ బీసీలకు 42 రిజర్వేషన్లు స్థానిక ఎలక్షన్ లో కల్పిస్తూ ఎస్సి వర్గీకరణ ప్రకటించడం హర్ష నియం అన్నారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి వివిధ శాఖల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టి జాబ్ క్యాలెండర్ ప్రకటించడం జరిగిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ జేఏసీ మద్దతు కోరడంతో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ నాయకులు మండల జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు




## రామప్పలో పకడ్బందీ ఏర్పాట్లుజిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలిజిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని యునెస్కో గుర్తింపు పొందిన రామప్పలో కొలువు దీరిన రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. సోమవారం సాయంత్రం రామలింగేశ్వర రామప్ప ఆలయాన్ని వారు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ.. ఈనెల 26 నుండి జరిగే జాతరను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేశామని, నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మహా జాతరను పురస్కరించుకొని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, మూడు రోజులలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని, జాగారం చేసే భక్తుల కోసం రామప్ప పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం రామప్ప కట్ట పైకి ఎవర్ని అనుమతించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు మహా జాతరను సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం వాహనాల పార్కింగ్, మరుగుదొడ్ల ఏర్పాటుతో పాటు స్వచ్ఛమైన మంచినీటి అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఎం సంపత్ రావు, ఆర్డివో వెంకటేష్, డిఎస్పీ రవీందర్, ఎండోమెంట్ ఈవో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ గోపాల్ రావు, సరఫరా ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

*ఫిబ్రవరి 24, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు తప్పనిసరిగా,బాధ్యతగా డబ్బును పొదుపు చేసి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఆర్బీఐ వారి వారోత్సవాల్లో భాగంగా ఆర్థిక క్రమశిక్షణ వారోత్సవాలను నిర్వస్తున్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ వారోత్సవాలు ఈ నెల 24 నుంచి 28 వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా శ్రేయస్సు కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక క్రమశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ప్రథమ బాధ్యతగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హావేలి రాజు, తదితరులు పాల్గొన్నారు



## ధరణి పెండింగ్ ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు



కలెక్టర్ రోహిత్‌సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా తహసీల్దార్‌లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులలోని వివిధ మాడ్యూల్స్ లలోని అంశాలపై మండలాల వారీగా క్షుణ్ణంగా చర్చించి, ఆయా పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కారించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, నివేదికలు సమర్పించాలని, రోజూవారీ లక్ష్యాన్ని నిర్దేశించుకొని పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి, వెంటనే పూర్తిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో గోపీరాం, తహసీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

*జనగామ టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*

జిల్లాలోని చిల్పూర్ మండల పరిధిలో మార్చ్ 6నుంచి 14వ తేదీ వరకు చిలుపూర్ గుట్టపై వెలసిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలను



నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం జనగామ జిల్లాకేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో బ్రహ్మోత్స వాల గోడపత్రికలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆవిష్కరించారు. అంతకుముందు ఆలయ అర్చకుల మంత్రోచ్చరణలతో కలెక్టర్‌ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డీపీఓ స్వరూప, డీఎస్సీ డీఓ విక్రమ్, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, దేవాలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలి

### - భక్తులకు సకల సౌకర్యాలు సమకూర్చాలి

### - అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*

కొడ్వటూరులోని సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని జిల్లాలోని బచ్చన్నపేట మండలం కొడవటూరు సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో జరిగే శివపార్వతుల కళ్యాణం ఏర్పాట్లను ఏసిపి పండరి నితిన్ చేతన్ తో కలిసి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీ ఆధ్వర్యంలో తాగునీరు మరుగుదొడ్లు పార్కింగ్ ప్రదేశాలు శానిటేషన్ పనులను సమీక్షిస్తూ భక్తులను రద్దీని దృష్టిలో పెట్టుకొని సౌకర్యాలను మెరుగుపరిస్తూ ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కళ్యాణ మండపం ప్రదేశాన్ని పరిశీలిస్తూ శివకళ్యాణం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. దేవాలయ ప్రాంగణంలో వాహనాలను నిలుపుదల చేయనీయరాదని పోలీసు అధికారులకు సూచిస్తూ భక్తుల రద్దీని క్రమబద్ధీక ిరించాలన్నా రు. అంతకుముందు శ్రీ సిద్దేశ్వరస్వామిని అధికారులు దర్శించుకోగా ఆలయ పండితులు ఆశీర్వచనం అందజేసి శాలువాలతో సత్కరించారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్డీవో గోపిరామ్ తాసిల్దార్ ప్రకాష్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, సిఐ అబ్బయ్య, ఎస్ఐ హమీద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### -సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్

*జనగామ టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*

మార్చి 8వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవఅధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. సోమవారం జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవ అధికారిసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ ఆధ్వర్యంలో మార్చి 8న జరగబోయే జాతీయలోక్ అదాలత్‌కు సంబంధించి జనగామ కోర్టు న్యాయవాదులతో, పోలీసులతో విడివిడిగా సమావేశము నిర్వహించారు. ఈసందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్ మాట్లాడుతూ మార్చి 8న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, రాజీ పడతగ్గా క్రిమినల్, సివిల్ కేసులలో న్యాయవాదులతోపాటు కక్షిదారులు సామరస్యంగా ఎక్కువ మొత్తంలో సెటిల్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలగందుల చంద్రఋషి మాట్లాడుతూ జనగామ నుండి న్యాయవాదులు ఎక్కువ మొత్తంలో ఈ లోకదాలతో సెటిల్ చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ



ఈ.సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.శశి, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, గవర్నమెంట్ లీడర్స్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, ఏజీపీ తదితరులు పాల్గొన్నారు.

**-కక్షిదారులు సామరస్యంగా పరిష్కరించుకునేవిధంగా పోలీసులు సహకరిస్తారు..: డీసీపీ రాజమహేంద్రనాయక్**

మార్చి 8న జరిగే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జరిగిన సమావేశంలో డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ పోలీసుశాఖ తరుపునుంచి ఎక్కువ క్రిమినల్ కేసులలో కక్షి దారులు సామరస్యంగా పరిష్కరించుకునే విధంగా పోలీసువారు సహకరిస్తారని తెలిపారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జ్ ఈ.సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.శశి, ఏసీపీ నితిన్, ఏసీపీలు, ఎస్‌హెచ్‌ఓలు, సీనియర్ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వర ఆలయానికి ఫ్యాన్ల బహుకరణ

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*

ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటైన కొడవటూరు సిద్దేశ్వర స్వామికి దేవస్థానానికి పరమ భక్తుడు ఫ్యాన్లను బహూకరించాలని ఆలయ ఈవో చిందం వంశీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. జనగామ జిల్లా జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామానికి చెందిన ఈదులకంటిఐలయ్య కొడవలూరు సిద్దేశ్వర స్వామికి అపర భక్తుడు అయినందున సిద్దేశ్వర స్వామి దేవాలయానికి 12 ఫ్యాన్లను బహూకరించి ఈవో, చైర్మన్ లకు అందించారు. ఈ సందర్భంగా ఈవో, చైర్మన్లు మాట్లాడుతూ సిద్దేశ్వర స్వామి పరమ భక్తుడైన ఈదులకంటి అయిలయ్య స్వామివారికి 12 ఫ్యాన్లు బహుకరించినందుకు కృతజ్ఞతలు అని ఎవరైనా దాతలు ఉంటే ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు



జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం



## పిల్లలకు ఆత్మీయ బలగంగా ఉండాలి

*పాలకుర్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*

గ్రామాల్లో యువతీ, యువకులు, సామాజిక కార్యకర్తలు, పిల్లలు ఆత్మీయ బలగంగా ఉండాలని తెలంగాణ విద్య కమిషన్ సలహా దారులు, మామిడిపూడి వెంకట్ రంగయ్య ఫౌండేషన్ అంతర్జాతీయ కో ఆర్డినేటర్ రేగంటి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఓ మామిడి



తోటలో బాలలహక్కుల సంరక్షణ సంస్థ వ్యవస్థాపకులు ఎడవెల్లి సోము అధ్యక్షతన నిర్వహించిన బాలల బలగం కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల మృతి చెందిన గాదరి సోమశేఖర్ సతీమణి మంజులకు పదివేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యకర్తలకు వెంకట్ రెడ్డి మెమెంటోలను అందించారు. పాలకుర్తి మండలంలో బాలల హక్కుల కొరకు మహా ఉద్యమం చేశారన్నారు. 12ఏళ్ల కాలంలో వేలమంది బాలల కోసం పనిచేశామని గుర్తు చేశారు. బడి బయట, బడిలో ఉండే పిల్లలకు ఏ విషయం చెప్పుకునే ఆత్మీయ మిత్రులుగా సామాజిక కార్యకర్తలు నిలువాలని చెప్పారు. 44శాతం పైగా విద్యార్థులకు లెక్కలు రాకపోవడం దారుణమని పేర్కొన్నారు. సమావేశం లో మాజీ ఎంపిపి యాక సోమయ్య, వికారాబాద్ జిల్లా చైల్డ్ వెల్ఫర్ కమిటీ చైర్మన్ ఈ. వెంకటేష్,పాలకుర్తి క్యాంప్ ఇంచార్జ్ లలిత, సోమయ్య,బలుగుల యాకయ్య,చిదు రాల ఎల్లయ్య,మూల ప్రభాకర్,పాలకుర్తి స్వరూప, స్వరస్వతి,బొట్టు సుజాత, రమా, జుబేదా తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లు పర్యవేక్షించిన ఏసీపీ

*పాలకుర్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*

పాలకుర్తి లోని సోమేశ్వరాలయంలో ఈనెల 25నుంచి ప్రారంభమయ్యే



మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను వర్ధన్నపేట ఏసిపి నరసయ్య సోమవారం పర్యవేక్షించారు. క్యూ లైన్ , పార్కింగ్, రవాణా సదుపాయాలపై ఇతరత్రా అంశాలను స్వయంగా సందర్శించి ఏర్పాట్లపై సమాలోచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 300మంది పోలీసులతో బందోబస్తు చేపడుతున్నామన్నారు.

## మండలంలో యూరియా కొరత లేదు

*నర్మెట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*

యూరియా కొరత లేదని నర్మెట మండల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ అన్నారు. మండలంలోని పెట్లేజర్ షాపులను సోమవారం తనిఖీ చేసిన ఆయన మాట్లాడారు 100మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నట్లు అవసరమైన రైతులు కొనుగోలు చేయవచ్చని తెలిపారు ఆయన వెంట ఏవో మనోహిత విక్రం రావు తదితరులున్నారు..

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతులకు గిట్టుబాటు ధరకల్పించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఈర్లపెడ్డి అన్నారు. సోమవారం మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఆర్డీవోకి ప్రతిని వర్గము వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో నర్సంపేట డివిజన్లో మిర్చి పంటను విరివిగా సాగు చేయడం జరుగుతున్నది. మిర్చి రైతులు పంటను నాటినప్పటి నుండి ఆ పంటలకు వస్తున్న చీడపీడలను అరికట్టుటకు నిరంతరం పురుగుముందులను పిచికారి చేయడం జరుగుచున్నది. అలాగే ఆ పంటను ఏపుగా ఎదుగుదల కోసం ఎరువులు వేయటం జరుగుతుంది. ఈ విత్తనాలకు ఎరువులకు



పురుగు మందులకంపెనీలకు తమ ఇష్టానుసారం ధరలు పెంచుకొని రైతులను నిలువునా నష్టపరుచుతున్నారు. మిర్చి పంటను సాగు చేయటకు రైతులు ఎన్నో కష్ట నష్టాలను భరిస్తూ వివిధ రకాల రోగాల నుండి పంటను రక్షించుకొని మిర్చి పంటను సాగు చేస్తే చివరికి పట చేతికి వచ్చే సమయంలో ఏదో ఒక రకమైన అంతుచిక్కని వైరస్ సోకి పూర్తిగా పంట నష్టపోవడం జరుగుతున్నదని గత ఆరు ఏడు సంవత్స రాలుగా ఈ పరిస్థితి కొనసాగుతున్నదని, ఇలాంటి అంతు చిక్కని వైరస్లను అరికట్టుటకు మన దేశంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభుత్వాలు విఫలమైనాయని, ఇన్నింటి మధ్య చివరికి పంటను పండించి రైతు మిర్చి పంటను వ్యవసాయ మార్కెట్కు తీసుకొస్తే మార్కెట్లో అర్థిదారులు, వ్యాపారస్తులు కుమ్మక్కై రైతుల పంటలకు కనీస ధరలు పెట్టకుండా నిలువునా ముంచుతున్నారన్నారు. సరైన ధరలను కల్పించడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందని, వెంటనే సరైన ధరను నిర్ణయించడంతో పాటు మధ్యదళారుల ఆగడాలను అరికట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా నాయకులు ఈరెల్లి రామచందర్, బర్ల గౌడరయ్య, ఎలకంటి చిన్న కుమారస్వామి, అజ్మీర శివరాం, అజ్మీర పూల్సింగ్, బక్కతట్ల శోభ, బాషబోయిన అనిత, బోనగిరి రామ్మూర్తి, రాజు, అందె లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




## మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని భారీగా పడిపోతున్న మిర్చి ధరలపైన సమీక్షించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కొనుగోలుదారులు, మార్కెట్ మాయాజాలంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్నా ప్రభుత్వాన్ని ఎలాంటి స్పందన లేదన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధర చెల్లిస్తామని, రైతులకు అండగా ఉంటామని ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు మిర్చి రైతుల విషయంలో చేతులెత్తేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి ధరల విషయంలో ముందుచూపు లేకుండా వ్యవహరిస్తున్నాయని గత ఏడాది రైతులు పండించిన మిర్చి కోల్డ్ స్టోరేజిలో ఉన్నదని తెలిసి కూడా ఈ సంవత్సరం రైతులకు మద్దతు ధర రావడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య దోరణం స్పష్టంగా కనబడుతుందన్నారు. మార్కెట్లో ప్రస్తుతం మిర్చికి లభిస్తున్న ధరతో పాటు రైతులకు అదనంగా క్వింటాకు పదివేలు చెల్లించాలని , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మిర్చి రైతులు ఆవేదన పట్టడం లేదన్నారు. మిర్చి ఎగుమతులపైన సమీక్షించాలని, రైతులకు మద్దతు ధరపైన తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు.

## విభజన చట్టం ప్రకారం ప్రతి జిల్లాలో నవోదయ స్కూల్ ఏర్పాటు చేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



విభజన చట్టం ప్రకారం ప్రతి జిల్లాలో నవోదయ స్కూల్ ఏర్పాటు చేయాలని, అశోక్‌నగర్, రుక్మాపూర్ సూనిక్ స్కూల్, కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి కేంద హోం శాఖ మంత్రి బండ సంజయ్‌కి ఏబీఎస్ఎఫ్, పీడీఎస్‌యు సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విభజన చట్టం ప్రకారం ప్రతి జిల్లాలో ఒక నవోదయ స్కూల్ ఏర్పాటు కేంద్రం ప్రభుత్వం కృషి చేసే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, సైనిక్ పాఠశాలలకు నిధులు కేటాయించి వాటి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి కొమ్ముక రవి, సునిల్, ప్రశాంత్, వినయ్, రాజు, ప్రసాద్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటి పార్వతమ్మని సన్మానించిన జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో భాగంగా రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఆధ్వర్యంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ లక్ష సభ్యత్వాలు నమోదు చేయడంలో వరంగల్ జిల్లా ముందంజలో ఉండడంతో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ భారీగా సభ్యత్వాలు నమోదు చేపించినందుకు గాను ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులురాలు అల్కాలంబ వారిని శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా పార్వతమ్మ మాట్లాడుతూ ఇంతటి కార్యక్రమం విజయవంతం కోసం కృషి చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులకు, మహిళా కాంగ్రెస్ నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న సంఘటన చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు నెక్కొండ మండలం టీక్యాతండా గ్రామ శివారులోని బొగ్గుతండాలో సోదాలు నిర్వహించగా మాలోతు వాగ్య ఇంటిలో అక్రమంగా నిలువ ఉంచిన రూ. 80 విలువ గల 32 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం వ్యాపారం చేసే పాషా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు.

## జెడి ఫౌండేన్ ఆధ్వర్యంలో టీషర్టుల పంపిణి

నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మండలంలోని మదన్నపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీషర్ట్స్ పంపిణి చేసినట్లు జేడీ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పింగిలి కవితరెడ్డి తెలిపారు. జేడి ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం జాయిన్ ఫర్ డెవలప్మెంట్ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడు తాయని కవితరెడ్డి అన్నారు. సుమారుగా వెయ్యి రూ.ఖర్చుతో విద్యార్థులకు టీషర్టులను బహూకరించారు. అరటి పండ్లు పంపిణి చేశారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న నానుడిని నిజం చేస్తూ సమాజసేవే లక్ష్యంగా జేడి ఫౌండేషన్ పని చేస్తుందన్నారు.

## సుందర్‌రాజ్ యాదవ్ గెలుపునకు కృషి చేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్‌రాజ్ యాదవ్ గెలుపుకు ఉపాధ్యాయులు, పట్టబద్రులు కృషి చేయాలని సాంబరాతి మల్లేషం అన్నారు. సోమవారం పట్టణంలోని సిద్దార్థ డిగ్రీ, బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలను సంద్శించి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఈ సమావేశంలో ప్రిన్సిపాల్లు రామ్‌రాజు, శ్రీధర్, అధ్యాపకులు రాజ్‌కుమార్, ప్రవీణ్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## బంతి సాగుతో అధిక దిగుబడి

దుగ్గొండి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



రైతులు బంతి పంటను సాగు చేస్తే నర్సంపేట హార్టికల్చర్ అధికారి జ్యోతి అన్నారు. మండలంలోని రేకంపల్లి తొగర్రాయి గ్రామాల్లో సోమవారం కోరకట్టయ్య, కనుగుల శ్రీనివాస్ బంతి తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తే ముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా సాగు చేయాలన్నారు. వ్యవసాయం సాగు చేసే ముందు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. రైతులకు బంతి పంటలపై అవగాహన కల్పించారు.

## విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



రైతులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని నర్సంపేట డివిజనల్ ఇంజనీర్ తిరుపతి అన్నారు. మండలంలోని మల్లంపల్లి గ్రామంలో సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవికాలంలో రైతులు విద్యుత్‌ను వృదా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రైతులకు అవగాహన కల్పించారు. వేసవికాలంలో విద్యుత్ హెచ్చు తగ్గులు లేకుండా వ్యవసాయ మోటర్ కెపాజిటర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ సమస్యలు వచ్చిన వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ లక్ష్మణ్, ఏఈ రామ్మూర్తి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ జోగారావు, లైన్‌మెన్ వీరస్వామి, సిబ్బంది రాము, కుమారస్వామి, గణేష్, రైతులు శ్రీనివాస్, రామకృష్ణ, వాసుదేవరెడ్డి, రమేష్, లక్ష్మణ్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామానికి చెందిన కత్తి దివ్య-వేణుగౌడ్ దంపతుల కుమార్తె చెరిష్మి సారి ఫంక్షన్‌కి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, నాయకులు కిరణ్‌రెడ్డి, కత్తి కిరణ్, వేముల సాంబయ్యగౌడ్, గుజ్జుల మాధవరెడ్డి, గజ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ నేపథ్యంలో సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుంది

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ఈ నెల 27న జరుగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 48 గంటల సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. పోలింగ్ సందర్భంగా 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేది సాయంత్రం 4 గంటల వరకు 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని గుంపులుగా ఉండటం, ప్రచారం చేయడం నిషిద్ధమని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారం, బల్క్ ఎస్ఎంఎస్ లు పంపడం కూడా నిషేధమని తెలిపారు. తప్పకుండా ప్రతి ఒక్కరు ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించడం ప్రచారం చేయడం, అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం పటిష్టమైన నిఘా అమలు చేయనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ లో ప్రచార కార్యక్రమాలు నిర్వహణకు వచ్చిన ఇతర జిల్లాల



వ్యక్తులు జిల్లాలో ఉండొద్దని ఆయన స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి నిశిత పరిశీలన చేయాలని తెలిపారు. కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జిలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ కూడా నిషేధమని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తు.చ తప్పక పాటించాలని, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ స్పష్టం చేశారు.




# జాతీయ లోక్ అదాలకులో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నారాయణ బాబు

## జాతీయ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*




న్యాయవాదులు, బ్యాంకు మరియు ఇన్సూరెన్సు కంపెనీల మేనేజర్లు, ఆర్ టి సి సూపరింటెండెంట్ లతో నేషనల్ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం సోమవారం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్, సెషన్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలనీ, సమన్వయము తో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకుంటే కలిగే లాభాలను ప్రజలకు తెలియజేయాలని వారు అన్నారు. బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు, ఆర్ టిసిలో పెండింగ్లో ఉన్నటువంటి ప్రీ లిటిగేషన్ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని జడ్జి సూచించారు. మార్చి న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో అందరూ పాల్గొని పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు జి. అఖిల, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్ , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, న్యాయవాదులు వేషాల రవీందర్, సంగేమ్ రవీందర్, రజినీకాంత్, ఇందరపు శివకుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, ఎస్ బి ఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఐ సి ఐ సి ఐ, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్లు, టి జి ఎస్ ఆర్ టి సి బస్సు డిపో సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# మాధవరావుపల్లిలో ఘనంగా గ్రామదేవతల తిరుగువారం

## పూజలు నిర్వహించిన ఎస్ఐ

*గణపురం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



మండలంలోని మాధవరావుపల్లి కాలనీలో గ్రామ దేవతల తిరుగువారం కార్యక్రమాన్ని శుక్రవారం కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ గ్రామదేవతల వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గోవర్ధన వెంకటా చార్యులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కాలనీ వాసులకు ఆశీర్వచ నాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దుగ్యాల లక్ష్మణ్ రావు ప్రభాకర్ రెడ్డి చెవ్వ రాజు జిట్టబోయిన సదయ్య చిత్తారి అశోక్, నార్లాపురం శ్రీనివాస్ తదితర గ్రామ పెద్దలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రమాద భీమా కల్పించాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందచేత

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీశ్, సామంతుల శ్యామ్

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికి ప్రమాద భీమా పాలసీ చేపించవలసిందిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రం అందించినట్లు టియు డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్, సామంతుల శ్యామ్ తెలిపారు. వార్తల సేకరణ కోసం నిరంతరం తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మద్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ప్రమాద భీమా పాలసీ చేపించడం కోసం జిల్లా కలెక్టర్ బడ్జెట్ నుండి నిధులు కేటాయించి జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ప్రమాద భీమా పత్రాలను అందించ వలసిందిగా కలెక్టర్ కు వినతిపత్రం అందించినట్లు టి యుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ పక్షాన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, రాష్ట్ర ఈసీ మెంబర్ విజయ్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు తడక సుధాకర్, టెంజు జిల్లా అధ్యక్షుడు కొంకల సాంబయ్య, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సమ్మయ్య గౌడ్, జర్నలిస్టులు సాంబయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



10 పరీక్షలకు పక్కా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై విద్యా, విద్యుత్, వైద్య, ఆర్టీసీ, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..మార్చి 21 నుండి ఏప్రిల్ 04వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు పరీక్ష సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం కల్పనకు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్ఈకి సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి సౌకర్యం కల్పించాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, కలెక్టరేట్ ఏవో ఖాజా మొహినుద్దీన్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న రెండు సెల్ ఫోన్‌ల అప్పగింత

*చిట్యాల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ;*



మండలం లోని చల్లగరిగా, చిట్యాల గ్రామాలకు చెందిన బాధితులు వరుణ్ రెడ్డి, గోల్కొండ సతీష్ లు సెల్ ఫోన్ లను పోగొట్టు కున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సి ఈ ఐ ఆర్ పోస్టల్ ద్వారా పోలీసు సిబ్బంది కనుగొని సేకరించారు. ఈ మేరకు సోమవారం ఎస్ఐ శ్రావణ్ కుమార్, సీఐ మల్లేష్ ల చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఇందుకోసం కృషి చేసిన లాల్ సింగ్ ను ఎస్సై, శ్రావణ్, సీఐ మల్లేష్‌లు అభినందించారు.

# శివ కళ్యాణానికి ముస్తాబైన ఉమామహేశ్వర దేవాలయం

*గణపురం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయం శివ కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైనట్లు ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ తెలిపారు. ఈనెల 26న ప్రధాన అర్చకులు శ్రీ లంకా రాజేశ్వరరావు శర్మ గణపతి పూజతో ప్రారంభించి స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించను న్నారు. సాయంకాలం 6 గంటలకు విగ్రహ దాతలు పూజారి చంద్రకళ స్వామి దంపతులతో గ్రామ భక్తుల సామూహిక కళ్యాణ మహోత్సవం జరుపుతారని తెలిపారు. రాత్రి 12 గంటలకు రుద్రభిషేకం



తర్వాత మహాన్యాసంతో కార్యక్రమాలు జరుగుతాయని త. పరిసర ప్రాంత గ్రామపంచాయతిలు నగరంపల్లి, బస్వరాజుపల్లి, గొల్లపల్లి, పరశురాంపల్లి, వెంకటేశ్వర్లపల్లి గ్రామాల భక్తజనులు శివ కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మిర్చిని పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ డియంవో

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో విక్రయానికి వచ్చిన మిర్చిని సోమవారం మార్కెట్ డియంవో వెంకటేశ్వర్లు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోకుండా మార్కెట్‌కు వచ్చి విక్రయించుకోవాలని సూచించారు. మార్కెట్‌లో ఎలాంటి మోసాలకు అవకాశం లేకుండా కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఈనామ్ మార్కెట్‌లో ఎవరికి కమీషన్ లేకుండా వ్యాపారస్థులు నేరుగా రైతుల నుండి కొనుగోలు చేస్తారని తెలిపారు. దీంతో రైతులకు ఎలాంటి కమిషన్ కట్‌కాకుండా మొత్తం డబ్బులు వారి



ఖాతాల్లో జమ అవుతాయన్నారు. రైతులు మిర్చి బాగా ఎండబెట్టి తేమ లేకుండా సరుకును మార్కెట్‌కు తీసుకొస్తే మంచి ధర పలుకుతుందని రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. రైతులకు మార్కెట్‌లో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని మార్కెట్ అధికారులకు సూచించారు. సోమవారం రోజు 582లాట్లు, 10014బస్తాలు వచ్చాయని, అత్యధిక క్వింటాల్ మిర్చి ధర రూ.14171/-పలికిందని తెలిపారు. మార్కెట్‌లో రాత్రి సమయంలో రైతులకు ఇబ్బందులు కలుగ కుండా, అదేవిధంగా కాంటాలు పెట్టే సమయంలో వెలుతురు ఉండేలా ఎల్ఈడి విద్యుత్‌లైట్లు మార్కెట్ నలువైపులా 6భారీ లైటింగ్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో రైతు లు, వ్యాపారస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన వెంట కార్యదర్శి షంషీర్, సూపర్‌వైజర్ రమేష్, రైతులు ఉన్నారు.





మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## ఎమ్మెల్సీ కవితకు ఘనస్వాగతం

మరిపెడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు మహబూబాబాద్ జిల్లా పర్యటనకు రాగా సోమవారం మరిపెడలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి, మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు గుగులోతు వెంకన్న, గుగు లోతు అరుణరాంబాబు, మాజీ జెడ్పిటిసి శారధరవీందర్, మాజీ సర్పం చ్‌ల ఫోరం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు రఘు, మండల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కురవి జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

కురవి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి జాతరకు కట్టుదిట్టమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ వీరభద్రస్వామి కళ్యాణానికి వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలని తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూడాలని, భక్తులు పోలీసులకు సహకరించాలన్నారు. పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జాతరలో ఎవరైనా తప్పిపోతే వెంటనే కంట్రోల్‌రూంలో సంప్రదించాలన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డిని గెలిపించాలి

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



ఈ నెల 27న జరిగే ఉమ్మడి నల్గొండ- ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్‌లు కోరారు. సోమవారం స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అవినీతి పరులకు, అవకాశవాదులకు ఈ నియోజకవర్గంలో స్థానంలేదని నిరూపించాలన్నారు. గత ఆరేళ్లుగా నర్సిరెడ్డి మాత్రమే నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని నిత్యం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా యుయస్పిసి ఆధ్వర్యంలో ఉధృతంగా పోరాడామని, కేసులను, నిర్బంధాలను ఎదుర్కొని ఉపాధ్యాయ ప్రయోజనాలను కాపాడామన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన హామిలను అమలు చేయాలన్నారు. సర్వీసు నిబందనలను రూపొందించి డిఈవో, డిప్యూటి ఈవో, ఎంఈవో, డైట్, బిఈడి కళాశాల అద్యాపకుల పదోన్నతులు చేపట్టాలని, గురుకులాల్లో పనివేళలను విద్యార్థులకు అనుకూలంగా మార్చాలన్నారు. కేజీబివి ఉద్యోగులకు పేస్కేల్ ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని 010పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నలంద కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, ఎస్.మల్లారెడ్డి, బలాష్టి రమేష్, మురళీకృష్ణ, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి పంటను మద్ధతు ధరకు కొనుగోలు చేయాలి

-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి

కురవి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:





రాష్ట్ర ప్రభుత్వం మిర్చిపంటను మద్ధతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టి మిర్చి పండిస్తే ఇప్పుడు ధర పడిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మిర్చి క్వింటాల్‌కు రూ.20 నుండి 25వేలకు కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. రైతులకు ఇచ్చిన హామి మేరకు రైతుభరోసా, 2లక్షల రుణమాఫి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పొగుల శ్రీనివాస్‌రెడ్డి, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

-బహుమతులు ప్రధానం చేసిన నర్సయ్య

బయ్యారం,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దొహద పడుతాయని చెరుకుపల్లి నర్సయ్య అన్నారు. బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లాలస్థాయి కబడ్డీ పోటీలు సోమవారం ముగియడంతో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి రూ.20వేలు పుటాన్ తండా గెల్చుకోగా రెండవ బహుమతి గట్ల నర్సింగాపూర్ టీంకు కత్తి రమేష్, విక్రమ్ గౌడ్‌ల తండ్రి ఐలయ్య జ్ఞాపకార్థం రూ.15వేలు అందజేశారు. మూడవ బహుమతి బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ టీంకు చెరుకుప్లి నర్సయ్య-నాగమని దంపతులు జినక గౌతమ్ జ్ఞాపకార్థం రూ.10వేలు ట్రోఫి అందజేశారు. నాల్గవ బహుమతి ఉప్పలచంక టీంకు ఎర్రిపోతుల మధుకర్, రాజులు ఎర్రిపోతుల దిలీప్, నరేష్‌ల జ్ఞాపకార్థం రూ.8వేలు అందజేశారు. ఐదవ బహుమతి గురిమెళ్ల టీంకు చందు భూషయ్య వారి సతీమణి సమ్మక్క జ్ఞాపకార్థం రూ.6వేలు ట్రోఫి అందజేశారు. ఆరవ బహుమతి మంగోలిగూడెంకు 4వేలు ట్రోఫిని అజ్మీర సునీల్, కోటి బ్రదర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడి అజ్మీర చాంప్లానాయక్, కబడ్డీ మండల అధ్యక్షుడు వీరబోయిన సంపత్, జిల్లా అధ్యక్షుడు మద్ది వెంకటరెడ్డి, జిల్లా సెక్రటరీ చందా వీరన్న, జాయింట్ సెక్రటరీ అనిల్ యాదవ్, నవీన్‌గౌడ్, విష్ణు, కార్తీక్, సంపత్, యాకయ్య, ఖాసీం, బయ్యారం స్పోర్ట్స్‌క్లబ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## యుద్ధభేరి సభను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



సిపిఎస్, యుపిఎస్ ఉద్యోగుల పట్ల శాపంగా మారిందని వాటిని తరిమికొట్టేందుకు మార్చి 2న ధర్నాచౌక్‌లో నిర్వహించే యుద్ధభేరి కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని టిఎస్ సిపిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ముబీన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం చేయాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌నాయక్, మైస రోహిత్, ఫెరోజ్, పొలెపల్లి శ్రీనివాస్, అహ్మద్‌ఖాన్, మున్సిపల్ జెఎసి నాయకులు సింగు రమేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

కురవి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత సోమవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పెనుగొండ అనిల్ కుమార్ శర్మ, పెనుగొండ రమేష్, శ్రీనివాసులు, విజయ్, అభిలాష్‌లు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్ధప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే రెడాయనాయక్, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు. ఆలయ సిబ్బంది రవి, జగన్, జితేందర్ తదితరులు ఉన్నారు.

## నీరుఅందక ఎండిపోయిన పంటపొలాలు

కురవి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త: మండలంలో రైతులు సాగుచేస్తున్న పంటపొలాలకు నీరు అందకపోవడంతో పొలాలన్ని బీటలువారి ఎండిపోతున్నాయి. దీంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత పదేండ్లలో ఎండని పంటపొలాలు ఈ యెడాది అధిక వర్షాలు కురిసినా నీరు అందకపోవడంతో పొలాలు



ఎండిపోతున్నాయి. దీంతో చేసేదేమి లేక పొలాల్లో పశువులను మేపుతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధి కారులు స్పందించి ఎస్సారెస్పి కాలువ ద్వారా నీరు అంది ంచి ఆదు కోవాలని మండల రైతులు కోరుతున్నారు.

## కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన

నరసింహుల పేట,ప్రభాతవార్త



నర్సింహులపేట మండలం గోలు బోడకా తండ గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పనిచేసిన నిధులతో పాటు 31 మంది లబ్ధిదారుల మరుగుదొడ్ల నిధులను ఎలాంటి తీర్మానం లేకుండా సర్పంచ్ గ్రామ సమైక్య అధ్యక్షురాలు ఫోర్జరీ సంతకంతో నిధులను డ్రా చేశారని ఆ గ్రామ మాజీ సర్పంచ్ గ్రామ మాజీ సర్పంచ్ బాధావత్ సరోజ తండవాసులు సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ప్లే కారులతో ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో తాను చేసిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయినప్పటికీ తమకు తెలవకుండా నిధులు కాజేశారని తమ అభివృద్ధి నిధులతో పాటు స్వచ్ఛభారత్ ద్వారా నిర్మించే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం 31 శాంక్షన్ అయితే అట్టి నిధులను కూడా ఎలాంటి తీర్మానం లేకుండా తమ సొంత ఖాతాలకి డబ్బులు డ్రా చేసుకున్నారని ఇలాంటి అక్రమాలకు పాల్పడ్డ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కిన్నరి యాకయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర లంబాడ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్య గిరి నాయక్ కిషన్ నాయక్ గాంధీ వెంకన్న బద్రి బోరో కోటేష్ సుమన్ బిచ్చ లక్ష్మి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి

**ఎస్ఐ సురేష్**

నర్సింహులపేట,ప్రభాతవార్త...:

యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని నర్సింహులపేట ఎస్సై సురేష్ సూచించారు.సోమవారం మండల కేంద్రంలో రామన్నగూడెం గ్రామానికి చెందిన కుదుర్ల నాగరాజు దుకాణాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడవాలని స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ,రామన్నగూడెం మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రణధీర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్,రామన్నగూడెం కాంగ్రెస్ నాయకులు ఎండి మహబూబ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## బిసిలను గెలిపించుకోవాలి



కురవి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:

బిసిలు సగం బీసీలకు సగం రాబోయే ఎమ్మెల్సీ, స్థానిక ఎన్నికల్లో, మున్సిపాలిటి కార్పోరేషన్‌లలో బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ ఓటర్లు మన ఓటు మనకే వేసుకోవాలని తద్వారా రాజ్యాధికారం సాద్యమవుతుందని హిందూ బిసి మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ అన్నారు. సోమవారం మండలంలోని వివిధ పాఠశాలలో పర్యటించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్లు ఓటును సద్వినియోగం చేసుకోవాలని బిసి నాయకులకే ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సుదనపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు ధరావత్ వెంకన్న, ఉపాద్యాయులు ప్రదీప్, సారంగం, శుభ, అంజద్‌పాషా, ప్రగతి, సరోజ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిసిల ఆశయాలను సాదిద్దాం

మరిపెడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి వాదాన్ని బలపరచి సుందర్ రాజ్ యాదవ్‌ను గెలుపుకై కృషిచేద్దామని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణముదిరాజ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో పలువురు ఉపాద్యాయులను కలసి బిసి బిడ్డ విద్యావేత్త తెలంగాణ వాది సుందర్ రాజుయాదవ్ సీరియల్ నెంబర్ 19కి ఓటు వేసి గెలిపించాలన్నారు. మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలకేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాద్యాయులను కలసి ప్రచారం చేసినట్లు తెలిపారు. చట్టసభలో బిసిలకు అధిక ప్రాధాన్యత అవసరమని బిసి వాదాన్ని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెపా జిల్లా అధ్యక్షుడు దుండి అశోక్, ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య, మహేష్, మహేష్, రమేష్, ప్రశ్శాంత్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పింగలి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలి

**-పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ**

మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



రాబోయే నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియుటిఎస్ అధికార ఎమ్మెల్సీ అభ్యర్థి పింగలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్వతిరామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక జీవోలు తీసుకొచ్చిన చరిత్ర పిఆర్‌టియుకు ఉందన్నారు. శ్రీపాల్‌రెడ్డి గెలిచిన వెంటనే సిపిఎస్ రద్దు, కార్పోరేట్‌స్థాయిలో వైద్యం, పిఆర్సి, పెండింగ్ డిఏలు, సిఆర్‌టిలు, కేజిబివి ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ రావడానికి కృషిచేస్తారన్నారు. మోడల్ స్కూల్ ఉపాద్యాయులకు 010ద్వారా వేతనం ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కాపరబోయిన సుజాత, గాయత్రి, శ్యామలదేవి, సుశీల, దామోదర్, సునిత, శంకర్‌నాయక్, భోజస్, హైమావతి, శ్రీధర్, మంగిలాల్, చినా బృందం పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



వ్యవసాయ బావుల వద్ద జరిగే విద్యుత్ ప్రమాదాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఏఈ జోగానంద్ అన్నారు. చెన్నారావుపేట గ్రామ పరిధిలో సోమవారం విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఈ పలు అంశాలపైన రైతులకు అవగాహన కల్పించారు. విద్యుత్ సరఫరా ఓల్టేజితో పాటు స్విచ్‌బోర్డులు మోటర్ స్టాటర్లు, వంటి వాటి పట్ల భద్రత ప్రమాణాలు పాటించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాపాయం తప్పదన్నారు. అలాగే తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను ఎత్తు పెంచుతామన్నారు. ఇదేకాక రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




## శివపార్వతుల కళ్యాణానికి సర్వం సిద్ధం

**నేటి నుండి ప్రారంభమైన వార్షికోత్సవ 19వ వార్షిక బ్రహ్మోత్సవాలుఏర్పాట్లు పూర్తి**

**ఆలయ నిర్వాకులు అన్న వజ్జల సూర్య ప్రకాష్**

నర్సింహులపేట, ప్రభాతవార్త



మండల కేంద్రంలో కాకతీయ నిర్మించబడిన అతి పురాతనమైన దేవాలయం శ్రీ రాజరాజేశ్వరి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ నిర్వాహకులు అన్నావజ్జల సూర్య ప్రకాష్ ప్రధాన అర్చకులు దేవేందర్ శర్మ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి 27 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని నేడు మంగళవారం రోజున గణపతి పూజ పుణ్యవచనం నవగ్రహారాధన రుద్రాభిషేకం చండీ హోమం పూర్ణహుతి అష్టాతారం బుధవారం రాత్రి 8 గంటలకు శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం ఎంపీడీవో యాకయ్య

నరసింహుల పేట,ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ఎంపీడీవో కిన్నెర యాకయ్య అన్నారు సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ దేవస్థానం స్వాగతం తోరణం నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి హైదరాబాదు వాస్తవాలు జినుగు శంకర్ రెడ్డి సుభద్ర దంపతులు ఆర్చి గేటు కోసం రెండు లక్షల విరాలను అందించిన పట్ల వారిని అవనిందించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు అర్చకులు నందనాచార్యులు జూనియర్ అసిస్టెంట్ మార్గ శేఖర్ గ్రామస్తులు ఎనగాండ్ల సోమిరెడ్డి ఎర్రనాగి రమేష్ ఉస్మాన్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మహిళా మృతి

నర్సింహులపేట,ప్రభాతవార్త

విద్యుత్ షాక్ కు గురై మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని వంతడపల స్టేజీ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.స్థానిక ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వంతడపల గ్రామానికి చెందిన ముదిశెట్టి శైలజ(30)ఆదివారం రాత్రి కారం పట్టే మిల్లును శుభ్రం చేస్తూ పట్టా కప్పుతున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురైంది.వెంటనే గమనించిన తల్లి జయమ్మ పక్కన ఉండే వారి సహాయంతో 108 లో హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.మృతురాలికి ఓ కుమారుడు ఉన్నారు.తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

## శివరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ

గూడూరు, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)

గూడూరులోని సనాతన శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల ప్రారంభానికి సోమవారం అంకురార్పణ జరిగింది. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా ఈ ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి కాగా



సోమవారం వేకువజామునుండే సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. మహాగణపతి పూజతో వేడుకలకు శ్రీకారం చుట్టిన అర్చకులు ఆ తర్వాత పుణ్యాహవచనం, గణపతి, రుద్రహోమాలు నిర్వహించారు. తొలిరోజు గూడూరు సిఐ సూర్యప్రకాష్, గంగారం ఎస్ఐ రవికుమార్‌లు సతీసమేతంగా వేరువేరుగా శివపార్వతులను దర్శించుకొని పూజలు నిర్వహించారు. గర్భగుడిలో శివలింగానికి అభిషేకాలు జరిపారు. ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, పెసరి శివ, గాదె సాగర్‌లతో పాటు కమిటీ ప్రతినిధులకు కంకణధారణతో ఆలయ అర్చకుడు భానుశాస్త్రి ఆధ్వర్యంలో పూజారుల బృందం తొలిరోజు వేడుకలను కొనసాగించారు. కాగా మంగళవారం కూడా పలు హోమాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## ఎస్టీ వర్గీకరణ ద్వారానే ఆదివాసీలకు న్యాయం

### గూడూరును రెవెన్యూ డివిజన్ చేయాలి

### ఆదివాసీ మహిళా జిల్లా సదస్సులో డిమాండ్

గూడూరు, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)

షెడ్యూలు తెగలల్లో వర్గీకరణ జరిగితేనే ఆదివాసీలకు తగిన న్యాయం జరుగుతుందని తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య అన్నారు. గూడూరులో సోమవారం జరిగిన ఆదివాసీ మహిళ జిల్లా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసీలందరు ఎస్టీ వర్గీకరణ కొరకు ఉద్యమానికి సిద్ధం కావాలని కోరారు. వర్గీకరణ చేయడం ద్వారా ఆదివాసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో తగిన లబ్ది చేకూరుతుందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు సంబంధిత రాష్ట్రాలలో దీనిని అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఎస్సీలతో పాటు ఎస్టీలకు కూడా వర్గీకరణ జరగాలంటే తుడుందెబ్బ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాన్ని నిర్మించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడు మాత్రమే రిజర్వేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేసే అవకాశం వస్తుందన్నారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ వర్గీకరణ కొరకు ఆదివాసీలందరు ముందుగా తమ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. పెసా, 1/70, ఆర్ఓఎఫ్ఆర్ లాంటి గిరిజన చట్టాలు ఖచ్చితంగా అమలు కావడం కొరకు ఆదివాసీలందరు చైతన్యవంతులై పాలకులపై పోరాడాలన్నారు. ఆదివాసీ హక్కులను కాపాడుకోవాలన్నారు. గూడూరు మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గూడూరును షెడ్యూలు ప్రాంత జాబితా నుండి తొలిగించాలని చేస్తున్న ప్రయత్నాలను తాము ఖండిస్తున్నామన్నారు. ఈ సదస్సులో మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మైపతి వీణారాణి, వట్టం కనకయ్య, ఇర్ప మీన, ధనసరి రామ్మూర్తి, సువర్ణపాక వెంకటరత్నం, చీమల శివకుమార్, దర్గాపు వీరభద్రం, పొడుగు రామారావు, పూనెం సందీప్, అలెం కృష్ణ, తుర్స సుధాకర్, లింగాల కిరణ్‌కుమార్, పెనక వెంకన్న, కల్తీ రమేష్, సాంబయ్య, కృష్ణ, వీరస్వామి, కల్తీ ఎల్లయ్య పాల్గొన్నారు.

ఆదివాసీ మహిళా సంఘం జిల్లా కమిటీ ఎన్నిక........

జిల్లా సదస్సు సందర్భంగా ఆదివాసీ మహిళాసంఘం జిల్లా కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా కొటెం ప్రమీల, ఉపాధ్యక్షులుగా పెనక గౌతమి, చట్ల కుమారి, ప్రధాన కార్యదర్శిగా తుర్స లలిత, కార్యదర్శులుగా కల్తీ కొమ్మక్క, పూనెం సుగుణ, కల్తీ కృష్ణవేణి, కొట్టెం పద్మ, కొటెం సులోచన, పెనక సాంబలక్ష్మి, కోశాధికారిగా మోకాళ్ల సులోచనలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వట్టం ఉపేందర్ ప్రకటించారు.




## రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు

గూడూరు, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)

కేంద్రంలోని బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న ఏకపక్ష విధానాలతో భారత రాజ్యాంగం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని, దాని ఉనికికే ప్రమాదం తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న ఆందోళన వ్యక్తం చేసారు. మండలంలోని గోవిందాపురం గ్రామంలో సోమవారం



నిర్వహించిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలం చెల్లిన మను ధర్మాన్ని రాజ్యాంగంగా తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతున్నదన్నారు. దళిత గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజానీకానికి హక్కులు, అవకాశాలను కల్పిస్తున్న రాజ్యాంగాన్ని రకరకాల రూపాలలో నిర్వీర్యం చేసే విధంగా పాలన కొనసాగుతున్నదన్నారు. హిందూ సివిల్‌కోడ్ ప్రజల మధ్య విభజనకు దారితీస్తుందన్నారు. కార్పోరేట్ బహుళజాతి సంస్థలకు సహజ సంపదలను కట్టబెట్టే కుట్ర జరుగుతున్నదన్నారు. గిరిజన చట్టాలకు రక్షణ లేక అటవీ ప్రాంతాల్లో కొనసాగుతున్న విధ్వంసాన్ని అడ్డుకోవాలన్నారు. ఈనెల 28న న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న అఖిలభారత సదస్సుకు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పైండ్ల యాకయ్య, కందాల రంగయ్య, కోట గంగరాజు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణానికి గోటి తలంబ్రాలు

గూడూరు, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)

భద్రాచలంలో జరిగే శ్రీసీతారామకళ్యాణం సందర్భంగా అతి పవిత్రంగా సమర్పించే గోటి తలంబ్రాలను గూడూరు నుండి కూడా తరలించేందుకు



ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో కార్యాచరణ చేపట్టారు. ఈమేరకు సోమవారం నుండి స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో పట్టణానికి చెందిన మహిళా భక్తులు గోటి తలంబ్రాలు తయారు చేసి ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వచ్చే హోలీ పండుగ నాటికి ఈ తలంబ్రాలను భద్రాచలం పుణ్యక్షేత్రానికి తరలించాల్సి ఉండగా అందుకు అనుగుణంగా ధాన్యాన్ని చేతితో వలిచి తలంబ్రాల బియ్యం తయారు చేయనున్నారు. కళ్యాణోత్సవంలో ఉపయోగించే తలంబ్రాల్లో గోటి తలంబ్రాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తారు. గత సంవత్సరం కూడా శ్రీరామనవమికి మహిళా భక్తులు తాము సిద్ధం చేసిన గోటి తలంబ్రాలను తరలించగా ఈసారి కూడా ఆ దీక్ష చేపట్టి పనులు ప్రారంభించారు. గూడూరుతో పాటు మండలంలోని అప్పరాజుపల్లి, నాయకపల్లి రామాలయాల్లో కూడా గోటి తలంబ్రాలు తయారు చేయించనున్నట్లు జనజాగరణ ప్రతినిధులు కందాల రమణ, పింగిలి స్వరూపరాణి తెలిపారు.

## యుటిఎఫ్ అభ్యర్థికి ఎంసిపిఐయు మద్దతు

గూడూరు, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న టిఎస్‌యుటిఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డికి ఎంసిపిఐయు పూర్తి మద్దతునిస్తున్నదని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు. గూడూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ప్రతినిధిగా గత ఆరు సంవత్సరాలుగా ఆయన తన నిస్వార్థసేవలను అందించారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై మండలిలో తన గళం వినిపించి వాటి పరిష్కారానికి కృషి చేసారన్నారు. మూడు జిల్లాల ఉపాధ్యాయులు ఆయన గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంసిపిఐయు నాయకులు బందెల వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య పాల్గొన్నారు.






## విగ్రహప్రతిష్ట వేడుకలో హుసేన్‌నాయక్

గూడూరు, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)

మండలంలోని దామరవంచ శివారు లక్ష్మీతండాలో నూతనంగా నిర్మించిన వీరభద్రస్వామి, భద్రకాళి ఆలయాల్లో సోమవారం నిర్వహించిన విగ్రహ



ప్రతిష్ట వేడుకలో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో సోమవారం ఆయన పర్యటన జరిపారు. కొన్ని వివాహవేడుకల్లో పాల్గొన్న ఆయన మండలంలోని అప్పరాజుపల్లి మాజీ సర్పంచ్ విజయశ్రీ అత్తగారు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, గొల్లగూడెంలో ఇటీవల మృతి చెందిన కెంచ కొమురమ్మ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మృతులకు నివాళులర్పించారు. ఆయనవెంట మాజీ ఎంపి ప్రొఫెసర్ సీతారాంనాయక్‌తో పాటు బిజెపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు పరీక్షాప్యాడ్ల పంపిణి

కేసముద్రం, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)

మండలంలోని కేసముద్రం, ఇంటికన్నె, ఉప్పరపల్లి హైస్కూల్స్‌కు చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థులకు స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం



అజీజ్‌బేగ్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేసారు. ఈమేరకు సోమవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఇష్టపడి చదివి పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గుండమల్ల మధు, చంద్రప్రకాష్, రమేష్‌బాబు, కృష్ణప్రసాద్, సంతోష్, వీరన్న, కొమ్మాలు, బాలకృష్ణ, రాంచందర్, సాంబరాజు, రాంప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

## అత్యధిక సభ్యత్వ నమోదుపై అభినందన

గూడూరు, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)

మహబూబాబాద్ జిల్లాలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలను అత్యధిక మొత్తంలో చేయించనందుకు గాను జిల్లా మహిళా అధ్యక్షురాలు నూనావత్




రాధను రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు అభినందించారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన నారీ న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో రాధను శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాధను సన్మానించడం పట్ల జిల్లాకు చెందిన మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసారు.

## ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో కాటారం, భూపాలపల్లి డివిజన్ల పిఓ, ఎపిఓలకు రెండో విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ముందురోజే చేరుకుని ఓటర్ల జాబితా, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎలక్షన్ సామగ్రిని పరిశీలించుకు పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. 26వ తేదీ ఉదయం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామగ్రి అందజేస్తామని తెలిపారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని, ఏదేని పొరపాటు జరిగితే ఎన్నికల సంగం ఆదేశాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డిఓ రవి, పిఓలు, ఎపిఓలు పాల్గొన్నారు.

## వేటగాళ్ల ఉచ్చులకు వన్యప్రాణి మృత్యువాత

మహాముత్తారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం లోని పెగడపల్లి అడవి సమీపంలో అటవీ వేటగాళ్లు అమర్చిన ఉచ్చులకు ఓ వన్యప్రాణి బలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పెగడపల్లి గ్రామ సమీపంలోని అటవిలో వేటగాళ్లు అమర్చిన ఉచ్చులను చుక్కల దుప్పి తెంపుకొని గ్రామంలోకి వచ్చింది. వెంటనే అటవీశాఖ అధికారులు గాయపడిన దుప్పిని పట్టుకున్నారు. అప్పటికే తీవ్రంగా గాయపడ్డ దుప్పి ప్రాణాలు విడిచినట్లు తెలిపారు. దీంతో సంఘటన పట్ల పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అటవీశాఖ అధికారులు, సిబ్బంది మృత్యువాతపడ్డ దుప్పిని ఖననం చేస్తున్నట్లు తెలిపారు.

## అసైన్డ్ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అరికట్టాలి

నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ప్రభుత్వ అసైన్డ్ భూములను దొడ్డి దారిన ఆక్రమించి ప్రభుత్వ నిబంధనలను అధిక్రమించి పేద మధ్యతరగతి ప్రజలను నమ్మించి అమ్మకాలకు కొనుగోళ్లకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై క్రిమినెల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వం అసైన్డ్ భూములను రక్షించేందుకు ప్రభుత్వం యంత్రాంగం పూనుకోవాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు కన్నం వెంకన్న, గుండెబోయిన చంద్రయ్య, వంగాల రాగసుధలు డిమాండ్ చేశారు. లేకపోతే ఎర్రజెండా ఆధ్వర్యంలో పేదల రక్షణకై పోరుబాట తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) నాయకులు బైరబోయిన నర్సయ్య, ఎండి పాషా, అస్గర్, చొప్పరి పద్మ, చింతకింది మనమ్మ, గోనెల అనిత, పెండ్యాల సరిత, మురహరి సరోజన, పద్మ, సాంబ, అరుణ, సంపూర్ణ నాగమణి, శివ, నాగరాజు, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులను కన్నీరు పెట్టిస్తున్న ప్రభుత్వం

**-రుణమాఫీ ఎక్కడ..?**

**-మా ఆడబిడ్డలకు ఇస్తామన్న 2500 ఏవి**

**-ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



రాష్ట్రంలో మిర్చి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం కన్నీరు పెట్టిస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. సోమవారం మహబూబాబాద్ పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షురాలు మాలోతు కవిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన రుణమాఫీ హామి ఏమైందని ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. రుణమాఫీ కాకపోవడంతో రైతులు అప్పుల్లో కూరకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి రూ.2500ఇస్తామని ఇప్పుడే ఆ ఊసే ఎత్తడం లేదని, ఆసరా పెన్షన్ల పెంపు కోసం వృద్దులు, వికలాంగులు వెయి కళ్లతో ఎదురుచూస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. మహబూబాబాద్‌లో మిర్చిపంటకు క్వింటాల్‌కు రూ.20 వేలు పలుకగా ఈ యేడాది 14వేలు మాత్రమే పలుకుతుందని ఈ ప్రభుత్వంలో రైతులను పట్టించుకునే నాదుడే కరువైయ్యాడన్నారు. జిల్లాలోని కురవి మండలం తులిస్యతండాలో బాలకిషన్ అనే మిర్చి రైతు చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కనీస మద్దతు ధర రూ.25వేలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర పరిపాలనపై సోయిలేదు గాని పక్కరాష్ట్రానికి పోయి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పర్సంటేజ్‌లతో పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని వాపోయారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు రుణమాఫీ చేయకపోవడంతో రైతుల అప్పుల ఊబిలో కూరకపోయారన్నారు. జిల్లాలో సన్నరకం ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పి కొంతమందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. ఇటీవల వచ్చిన వరదలకు మరిపెడ మండలంలోని సీతారాం తండాలో ఇండ్లు కొట్టుకపోవడంతో ఆ గ్రామాన్ని సిఎం పర్యటించి అక్కడ ఉన్న వారందరికి వేరొక ప్రాంతంలో ఇల్లు కట్టిఇస్తామని చెప్పి ఇంతవరకు వారిని పట్టించుకోలేదని అన్నారు. కేవలం ఇంటికొక 10వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నాడన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్ ఒకప్పుడు డివిజన్ కేంద్రంగా ఉంటే జిల్లాగా చేసి అన్ని హంగులతో అభివృద్ధి పరిచారని గుర్తుచేశారు. నేను వస్తుంటే శంకరన్న సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని, మెడికల్ కాలేజి, మోడల్ మార్కెట్, ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయించామని చెప్పారన్నారు. ప్రజలు కష్టాల్లో ఉంటే బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీలు సత్యవతిరాథోడ్, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచందర్, మాజీ ఎమ్మెల్యేలు శంకర్‌నాయక్, రెడ్యానాయక్, మాజీ జెడ్పి చైర్మన్ ఆంగోతు బిందు, మాజీ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, మాజీ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్దతు ధరకే ఎరువులను విక్రయించాలి

**- అధికధరలకు అమ్మితే చర్యలు తప్పవు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



రైతులకు విక్రయించే ఎరువులను కనీస మద్దతు ధరకే విక్రయించాలని, అధిక ధరలకు అమ్మితే కఠినచర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. సోమవారం ఎరువుల దుకాణాల పర్యవేక్షణలో భాగంగా జిల్లా కేంద్రంలోని కావేరి ఫెర్టిలైజర్స్, సాయిరాం ఫెర్టిలైజర్స్, జేకేఎస్ అగ్రిమాల్‌లను జిల్లా కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలు, రైతుల కొనుగోలు వివరాల రిజిస్టర్లను తనిఖీ చేసి, రోజువారీ విక్రయాల వివరాల గురించి ఆరా తీశారు. రైతులకు కొనుగోళ్ల బిల్లులను తప్పనిసరిగా అందించాలన్నారు. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అలాగే కనీస మద్దతు ధరకే ఎరువులను విక్రయించాలని స్పష్టం చేశారు. అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలను పరిశీలించి, నకిలీ విత్తనాలను అమ్మరాదని, రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. స్టాక్ నిల్వచేసే గోదామును పరిశీలించి, యూరియా బస్తాలు, ఇతర ఎరువుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టాక్‌నిల్వలకు సంబంధించి వివరాలను బోర్డుపై ఖచ్చితంగా ప్రదర్శించాలన్నారు. సాయిరాం ఫెర్టిలైజర్స్‌లో స్టాక్ డిస్ప్లే బోర్డు లేనందున యజమానిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈమేరకు ఆదుకాణంపై జరిమానా విధించాలని డీఏఓను ఆదేశించారు. అదేవిధంగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి, ఎలాంటి ఎరువులను ఉపయోగిస్తున్నారు? అధిక ధరలకు విక్రయిస్తున్నారా? వంటి విషయాలను అడుగగా.. నాణ్యమైన ఎరువులను ఉపయోగిస్తున్నామని, కనీస మద్దతు ధరకే విక్రయిస్తున్నామని రైతులు కలెక్టర్‌కు వివరించారు. ఈతనిఖీలో కలెక్టర్ వెంట డీఏఓ రామారావు నాయక్, ఏడీ బీనా, ఇతర సంబంధిత అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని యునెస్కో గుర్తింపు పొందిన రామప్పలో కొలువు దీరిన రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. సోమవారం సాయంత్రం రామలింగేశ్వర రామప్ప ఆలయాన్ని వారు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 26 నుండి జరిగే జాతరను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేశామని, నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మహా జాతరను పురస్కరించుకొని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, మూడు రోజులలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని, జాగారం చేసే భక్తుల కోసం రామప్ప పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం రామప్ప కట్ట పైకి ఎవర్ని అనుమతించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు మహా జాతరను సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం వాహనాల పార్కింగ్, మరుగుదొడ్ల ఏర్పాటుతో పాటు స్వచ్ఛమైన మంచినీటి అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లను పరిశీలించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఎం సంపత్ రావు, ఆర్డివో వెంకటేష్, డిఎస్పీ రవీందర్, ఎండోమెంట్ ఈవో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ గోపాల్ రావు, సరఫరా ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతులు విద్యుత్‌పై భద్రత ప్రమాణాలు పాటించాలి

నెక్కొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



రైతులు విద్యుత్ వాడకంలో భద్రత ప్రమాణాలు పాటించి ప్రమాదాలను నియంత్రించాలని ఏడీఈ, ఏఈలు అన్నారు. సోమవారం మండలంలోని తోపనలపల్లి, గొట్లకొండ గ్రామంలో విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ప్రమాణాలపై భద్రత జాగ్రత్తలను రైతులకు అవగాహన పెంపొందించడానికి విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమాన్ని చేపట్టామని, ఇందులో కరెంటు సరఫరా, వోల్టేజి గురించి వ్యవసాయ మార్కెట్లకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రైతులు స్విచ్ బోర్డు/టోటర్ స్టార్టర్ల దగ్గర భద్రత ప్రమాణాలు(ఎర్తింగ్) పాటించాలని, ప్రమాదాల భారిన పడకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. జీరో విద్యుత్ ప్రమాదాల కార్యక్రమం కూడా చేపట్టాడం జరిగింది. ఇందులో తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్లకు గద్దెల ఎత్తు పెంచుతామన్నారు. ప్రమాదాల బరింగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయంలో ఫుల్‌వర్క్‌లోడ్‌తో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులని కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించాలని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రామచంద్రంకి పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఒక దశాబ్దంపైగా పార్ట్ టైం అధ్యాపకులు ఎలాంటి పదోన్నతి లేకుండా పనిచేస్తున్నారని, రాబోయే పాలకమండలి సమావేశంలో పార్ట్ టైం అధ్యాపకుల సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రెగ్యులర్ కోర్సులలో పనిచేస్తున్న 79 మంది అధ్యాపకులకు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో పనిచేస్తున్న 57 మంది అధ్యాపకులకి కాంటాక్ట్ అధ్యాపకులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసినారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యను పాలకమండలి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్రనాయక్ డాక్టర్ శేషు, డాక్టర్ దేవోజి నాయక్, డాక్టర్ సంజీవ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ స్వామి చరణ్, డాక్టర్ ఎడ్ల ప్రభాకర్, డాక్టర్ శంకర్ పాల్గొన్నారు.

## నేడు అర్జున్ అవార్డు గ్రహీతకి సన్మానం

పర్వతగిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడలోని ఆర్డీఎఫ్ వనితా అచ్యుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున అర్జున అవార్డు గ్రహిత దీప్తి జీవంజికి సన్మాన కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు ఈకార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజు, వరంగల్ ఎంపి కడయం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, మాజీ మేయర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, తెలంగాణ అగ్రికల్చరల్ కమిటీ సభ్యులు భవానిరెడ్డి, వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి పర్వతగిరి మండలంలోని పుర ప్రముఖులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యావంతులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ద్రవిడియన్ పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ ఆవిర్భావం

వేడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో సోమవారం భారతదేశంలో ఎలాగైతే ఇండియన్ పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ ఉందో దాని లాగానే దక్షిణ భారతదేశంలో కూడా ఈ రాజనీతి శాస్త్రవేత్తలకు ఒక అసోసియేషన్ ఉండాలని కాకతీయ యూనివర్సిటీలో ఉన్న రాజనీతి శాస్త్ర అధ్యాపకులకు గత కొంతకాలంగా ఆలోచన రావడం జరిగింది. దానికి అనుకూలంగా దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్న యూనివర్సిటీలలో రాజనీతి శాస్త్ర ప్రొఫెసర్లతో అనేకసార్లు చర్చించామని, ఆచర్చల ఫలితం ఒక పరిష్కారానికి రావడం జరిగిందని, చివరగా అనేక సంప్రదింపులతో దక్షిణ భారతదేశంలో కూడా ఒక అసోసియేషన్ ఉండాలని తీర్మానించారు దానికనుగుణంగానే ఈరోజు దేశంలోనే ఒక ఆదర్శవంతమైన సంఘం ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో కాకతీయ యూనివర్సిటీలో ఉన్న రాజనీతి శాస్త్ర అధ్యాపకులు అందరితో చర్చించి ద్రవిడియన్ పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మరియు రాజనీతి శాస్త్ర అధ్యాపకుడైన ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం లాంచనంగా ఈ సంఘాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అధ్యక్షులుగా డాక్టర్ నాగరాజు వాడపల్లి, ఉపాధ్యక్షులుగా డా.ఎస్. సోమలింగం, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కొమ్రయ్య పాలమాకుల, జాయింట్ సెక్రటరీగా నరేష్‌కుమార్ గుడేటి, కోశాధికారిగా ప్రశాంత్ కల్లెపల్లి, ఎగ్జిక్యూటీవ్ సభ్యులుగా డాక్టర్ సంకినేని వెంకటయ్య, డా.కందగట్ల శ్రావణ్‌కుమార్ గుండు సురేష్, లీలావతి బిట్టా లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డా.సంకినేని సోషియాలజీ విభాగ అధిపతి డాస్వర్ణలత, డా రాజ్ కుమార్ డా. కృష్ణ, డా.ఎ.శ్రీనివాస్, డా.సత్యనారాయణ, డా.నాగరాజు.విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయ అభివృద్ధికి విరాళాలు

నర్మెట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని 10సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టిన దుర్గమ్మ దేవాలయం అభివృద్ధి కోసం పద్మశాలి సంఘం రూ.50వేల 116 ఆలయ కమిటీ చైర్మన్ భూస అంజయ్య జంగిటి అంజయ్య పొన్న బాలకృష్ణ లకు సోమవారం అందజేశారు. అందజేసిన వారిలో గుడి కమిటీ సభ్యులు మడిపేది స్వామి, ఆనందాస్, నాగరాజు, పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు చింతకింది సురేష్, సభ్యులు కంద కాట్ల వీరమాలు, బండి రాజు, సత్యనారాయణ, నాగభూషణం, శ్రీనివాస్, చంద్రశేఖర్, సుధాకర్, రామాంజనేయులు, సాంబార్ యాదగిరి, గోవర్ధన్, రాజేష్ పాల్గొన్నారు. ధన్నారపుమురళి, రత్నాకర్, సుధాకర్, నేరెళ్ల సురేందర్, భద్రయ్య తదితరులు 7,016 రూపాయలు సోమవారం కమిటీ అధ్యక్షుడు అంజయ్యకు అందజేశారు.

## ములుగు అడిషనల్ కలెక్టర్‌ను పరామర్శించిన కడియం

రఘునాథపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్, రఘునాథపల్లి మండల వాస్తవ్యులు చీమలపాటి మహేందర్‌జీ తల్లి రాధాబాయి ఇటీవల మరణించగా సోమవారం వారి దశదిన కర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహేందర్ జీ , వారి కుటుంబ సభ్యులను పరమర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ రాంబాబు, లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, పోకలశివకుమార్, కోళ్లరవి, గౌడ్ బోనాసి క్రాంతికుమార్, తోటకూరి రమేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు లేక ఎండుతున్న పంటలు

తరిగొప్పుల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



ముందు ముందుగానే భానుడి ప్రతాపం తీవ్రంగా ఉండడంతో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోతున్నాయి. దీనివల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పోయిన వర్షాకాలంలో చివరి రెండు నెలలు వర్షాలు కురవకపోవడంతో చెరువుల్లో, కుంటల్లో నీరు నిలువకు లేక రైతన్న సాగు చేస్తున్న వరి, ఇతర కూరగాయ పంటలు ఎండి పోతున్నాయి.సాగు మొదలు పెట్టిన 15 రోజులలోపే ఎండలు అధిక మవడంతో భూగర్భజలాలు అడుగంటి,బోర్లు తగిన నీటిని అందించక పోవడంతో పంటలు ఎండిపోవడం రైతులను కలచివేస్తుంది. మండల కేంద్రంలోని జగ్గయ్యపేట కాలనీకి చెందిన రైతు కొండ కుమార్ తనకు ఉన్న ఎకరంలో వానాకాలం, ఎండాకాలం నాటువేసి వరి పంట పండిస్తూ వచ్చానని, ఈ ఎండాకాలం మునుముందుగా ఎండలు దంచి కొట్టడంతో వరి పంట మానేసి 10గుంటల లోపే కూరగాయల పంట వేశానని, అది కూడా బోరు నీరు అందించకపోవడంతో పశువులను మేపుతున్నానని, ఏది ఏమైనప్పటికీ అధికారులు ప్రజా ప్రతినిధులు సమస్యను అర్థం చేసుకొని ముందస్తుగానే చెరువులు కుంటలు గోదావరి జలాలతో నింపివేస్తే రైతులకు ఉపశమనం లభించేదని మండల ప్రజలు,రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వైభవంగా కొడ్వటూరు బ్రహ్మోత్సవాలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



బచ్చన్న పేట మండలం లోని కొడవటూరు సిద్ధేశ్వర స్వామి ఆలయంలో నాలుగు రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కోడవటూరు ఈవో చిందం వంశీ,దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు రుత్వికసన్మనము, గంగపూజ, 9 గంటలకు పంచామృత, శతరుద్రభిషేకము, బిల్వర్చన మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు ఏకదశరుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, మంగళహారతి తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు మండలం నుండే కాకుండా చేర్యాల, మద్దూరు, నర్మెట, జనగామ పొరుగు జిల్లాలైన మెదక్, నల్లగొండ, కరీంనగర్ జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు ఆలయ చైర్మన్, ధర్మకర్తలు పాటు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల నిర్వహణలో ఇఓ చిందం వంశీ, చైర్మన్ మల్లారెడ్డి, ధర్మకర్తలు నిమ్మ కరుణాకర్ రెడ్డి, బి.మల్లారెడ్డి, ఇమ్మడి తిరుపతి రెడ్డి,వల్లాల సత్యనారాయణ,ఇర్ల శివరాములు,సుత్రేమి రామకృష్ణ,మంతపూరి రాములుగౌడ్,బాలబాస్కర్,నేరేల్ల రాజేష్, రావుల బిక్షపతి,కాసిరెడ్డి శ్రీనివాస్,పెలివెల్లి వెంకటయ్య,కిసరి రమేష్ ముదిరాజ్, అర్చకులు ఓం. నమఃశివాయ, ఎం.సంఘ మేశ్వర్, మహాశివుడు, సదాశివుడు, సిబ్బంది లక్మికాంత రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూల రవీందర్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

రఘునాథపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూలరవీందర్‌ను గెలిపించాలని తీన్మార్ మల్లన్న టీం స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కలకోట బాబు అన్నారు. సోమవారం రోజున రఘునాథ్‌పల్లి మండలకేంద్రంలోని వివిధ గ్రామాలలో పర్యటించి ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులను కలసి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే వ్యక్తి పూల రవీందర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అలాగే రెండవ ప్రాధాన్యత ఓటు సుందర్ రాజ్‌యాదవ్ కి వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు రఘునాథ్‌పల్లి మండల కన్వీనర్ గుగులోతూ రమేష్ ఎండి.మహ్మద్ గౌస్, సింగాపురం నిఖిల్, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించాలి

## అగ్రకులాల నోట్లను తిరస్కరించండి

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ గౌడ్

*ప్రభాతవార్త సుబేదారి:*

ఈ నెల 27 తేదీన జరుగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు,,కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్,ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయాలకు అతీతంగా బీసీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



బైరి రవి కృష్ణ గౌడ్ సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం, నల్గొండ,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 26 వేల ఓట్లు ఉంటే అందులో 2000 ఓట్ల మాత్రమే అగ్ర కులాలకు వారివి ఉన్నాయని, మిగతాఓట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలకు చెందినవి అని పేర్కొన్నారు. బీసీఅభ్యర్థులను గెలిపించడం ద్వారా రాష్ట్రంలో బీసీల శకం ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. జనాభాలో 90 శాతం ఉన్న బహుజనులు ఏకమైతే ఐదు శాతం ఉన్న అగ్రవర్ణాలు ఓడించవచ్చునని పేర్కొన్నారు.ఎన్నికల్లో అగ్రకులాల నోట్లను తిరస్కరించి బీసీలను గెలిపించి,బీసీ రాజ్యాధికార సాధన కోసం ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పట్టభద్రులు సహకరించాలని రవి కృష్ణ గౌడ్ కోరారు.

## అక్రమ రవాణా నియంత్రణ సరే !

## ఇసుక అక్రమ డంప్ ల మాటేమిటీ ?

*( పరకాల ప్రభాత వార్త )*

పరకాల సబ్ డివిజన్ పరిధిలో అనేక ఇసుక డంప్ లు కొనసాగుతున్నాయి. శాయంపేట మండలం జోగంపల్లి నుంచి చలివాగు ప్రాజెక్టు నీరు పరకాల శివారులోని చలి వాగు గుండా ప్రవహిస్తోంది. ప్రస్తుతం అది హన్మకొండ జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి కరీంనగర్ జిల్లా మీదుగా ప్రవహించి గోదావరిలో కలుస్తుంది. ఆచారి వాగు వెంట అన్ని ప్రాంతాల్లో ఇసుకను ఇసుకాసురులు తమ సమీప ప్రాంతాలలో డంప్ చేస్తున్నారు. ఎందుకంటే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక అందిస్తామని అక్రమ ఇసుక రవణాను అరికట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అడ్డు రావడంతో ఇందిరమ్మ ఇళ్లకు బ్రేక్ పడింది. పూసిన కోడ్ ముగిసే దాకా ఇందిరమ్మ ఇళ్లకు మోక్షం లేదని లబ్ధిదారులు హతాసులవుతున్నారు. గ్రామ సభల్లో ప్రదర్శించిన లబ్ధిదారులెవరికి ఇందిరమ్మ ఇంటి ఆర్డర్ కాపీలు అందించకపోవడం గమనార్హం. కూసిన ఎన్నికల కోడ్ ముగిసేదాకా నిరాశ్రయులకు ఆశ్రమం కట్టుకుని అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ముందుగా ఇంటి నిర్మాణ పనులు చేపట్టడానికి రూ. లక్ష అందించాలని కోరుతున్నారు. బయట అప్పు ఇచ్చే వారు ఎవరు లేరని అలాంటి తరుణంలో ఇంటి నిర్మాణం ఎలా చేపట్టాలని నిరుపేద లబ్ధిదారులు వాపోతున్నారు. పరిస్థితులను గుర్తించి డబ్బులు ఇవ్వాలని లేదా ప్రభుత్వమే సొంత జాగాలో ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వాలని కోరుతున్నారు.

## దామోదర్ కుటుంబాన్ని పరామర్శించిన ధర్మారెడ్డి

*పరకాల ఫిబ్రవరి 24( ప్రభాత వార్త )*

సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ తల్లి బంగారమ్మ శనివారం మృతిచెందగా సోమవారం హన్మకొండలోని ఆయన నివాసంలో కుటుంబసభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా బంగారమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు,గురిజపల్లి ప్రకాష్ రావు, లేతాకుల సంజీవ రెడ్డి, చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పోలీస్ ధర్మారావు,పుండ్రు జైపాల్ రెడ్డి, అంకతి నాగేశ్వర్ రావు, సుంకరి శివ,దుబాసి నవీన్ తదితరులు ఉన్నారు.



## డార్విన్ అభివృద్ధి సిద్ధాంతం కాలక్రమేన పరిణామం:

### విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్ డా.రాములు

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) ఫిబ్రవరి24 :*

ఈరోజు,ఫిబ్రవరి24న ఉదయం 11 గంటలకు మాతృశ్రీ మహిళా కళాశాల భీమారం హనుమకొండ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య వక్తగా విచ్చేసిన రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ రాములు గారు పాల్గొని చార్ల్స్ డార్విన్ అభివృద్ధి సిద్ధాంతం ప్రకారం, జీవులు కాలక్రమేణా పరిణామం చెందుతూ ప్రకృతి వర్ణించుకున్న ప్రత్యేక లక్షణాలను



స్వీకరిస్తాయని తెలుపుతూ డార్విన్ "సహజ వర్ణజాతి ఎంపిక" సిద్ధాంతం ప్రకారం, పరిసరాలకు అనుగుణంగా మారిన జీవులు ఎక్కువ అవకాశాలు కల్పించుకుంటాయని జన్య మార్పులు మరియు వంశపారంపర్య లక్షణాల మార్పుల ద్వారా కొత్త జాతులు ఉద్భవిస్తాయని తెలిపారు.1859లో తన గ్రంథం ఆన్ ద ఒరిజిన్ ఆఫ్ స్పెసిస్ ద్వారా డార్విన్ ఈ సిద్ధాంతాన్ని వివరించాడని తెలియజేస్తూ, డార్విన్ సిద్ధాంతం ఆధారంగా, సమస్త జీవులు ఒకే మూలం నుండి అభివృద్ధి చెందాయని తన ప్రసంగంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరియు పర్యావరణ వేత్త, రిటైర్డ్ డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ కే. పురుషోత్తం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటడం వాటిని కాపాడడం చాలా అవసరం అని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పునర్వినియోగ పరిచ గలిగే పదార్థాలను ఉపయోగించాలని మరియు నీటి వాయు కాలుష్యాన్ని నివారించడం ద్వారా మన భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని మంచి ఆరోగ్యాన్ని అందించవచ్చని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు పలువురు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల ఫిబ్రవరి 24( ప్రభాత వార్త )*

కులగనన సర్వే, ఎస్సీ వర్గీకరణ తో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు. సోమవారం హన్మకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గంలోని మండలాలు, డివిజన్ లో సమన్వయ కమిటీ సభ్యులతో రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కులగన్న సర్వే చేసిన తీరుపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు.ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో చేసిన తీర్మానంపై గ్రామాల్లో కి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. గత 15 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆరోగ్యానికి ఇలా అమలుతీరును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోయి చర్చించాలన్నారు.గ్రామ,వార్డులలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో 10 సంవత్సరాల పాలనలో విఫలమైన తీరుపై ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు.కులగనన, ఎస్సీ వర్గీకరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై గ్రామాల్లోని ప్రజలకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఒత్తిడి లేకుండా చదివితేనే ఉత్తమ ఫలితాలు

## పరకాల ఆర్ డిఓ డాక్టర్ కె. నారాయణ

*పరకాల ఫిబ్రవరి 24( ప్రభాత వార్త )*

ఒత్తిడి లేకుండా చదివితేనే ఉత్తమ ఫలితాలు లభిస్తాయనిపరకాల ఆర్ డిఓ డాక్టర్ కె. నారాయణ విద్యార్థులకు సూచించారు. పరకాల పట్టణ శివారులోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమోతున్న విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా చదివి తల్లిదండ్రులు గర్వపడేలా ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. హాస్టల్లో



వసతి సౌకర్యాల గురించి, భోజన నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డిఓ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గత సంవత్సరం కంటే అత్యుత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రధానోపాధ్యాయులు పని చేయాలన్నారు. విద్యార్థులు 10వ తరగతిలో పాసైతేనే జీవితంలో మెరుగైన స్థితిలో ముందుకు సాగుతారని తెలిపారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో వనరులు మెరుగు పడ్డాయని, విద్యార్థులు ఎంత వెనకబడి ఉన్నా మెరుగైన శిక్షణ ఇస్తే ఉత్తమ ఫలితాలు సాధించగలగుతారన్నారు. వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని, ప్రతీ విద్యార్థి పాస్ అయ్యేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని సూచించారు.అనంతరం పరకాల ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం నిర్ణయించుకుని దాన్ని చేరుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. తహసీల్దారు విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే తల్లి తండ్రులు ఉపాధ్యాయులు సంతోషిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి, జిల్లా పరిషత్ సెకండరీబాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి. హెచ్ మధు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ వరంగల్ రీజినల్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆలీ ఆఫీస్ సెక్రటరీగా ఏరుకొండ ప్రవళిక నియామకం

*ఫిబ్రవరి 24, ప్రభాతవార్త బాలసముద్రం :*



ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ ఆర్ఎం ఆఫీస్ నాన్ ఆపరేషన్ సెక్రెటరీగా ఏరుకొండ ప్రవళికను నియమించినట్లు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీ గొలనకొండ వేణు , ప్రధాన కార్యదర్శి శ్రీ మాదారపు సాంబయ్య సోమవారం ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి దుర్గయ్య, ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం చీఫ్ అడ్వైజర్ ఎం.ఎస్.రావులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం పరిశీలించిన డీసీపీ

*పరకాల ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త )*

ఈనెల 27న నిర్వహించే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పరకాల నడి కూడ మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సోమవారం ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని వసతులను గురించి కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట పరకాల,నడికూడ తహసిల్దార్లు పరకాల సిఐ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.